శ్రీ ఆది శంకరాచార్యుల వారి


# బ్రహ్మం అంటే?

వివరణ: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



## శ్రీ ఆది శంకరాచార్యుల వారి

# బ్రహ్మం అంటే?




**వివరణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు**



మొదటి ముద్రణ : ఆగస్టు, 2025

ప్రతులు : 2,000

**వెల : రూ.40/-**

**పుస్తకముల కొరకు :-**

**తటవర్తి వీరరాఘవరావు,**


**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**

**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) గురుపౌర్ణమి విశిష్టత | - | రూ.60/- |
| 8) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 9) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 10)పంచకోశాలు | - | రూ.60/- |
| 11) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 12) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 13) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్:9440309812,



# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Die before death! | Rs.120 |
| 4. | The Law of Karma | Rs.100 |
| 5. | What is Meditation? | Rs.80 |
| 6. | True Path | Rs.80 |
| 7. | Why soul-knowledge ? | Rs.70 |
| 8. | What comes after death ? | Rs.70 |
| 9. | How to improve Financial Status ? | Rs.60 |
| 10. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 11. | What is Intention? | Rs.50 |
| 12. | Why is this life? | Rs.50 |
| 13. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 14. | Meditation for the Development of Students | Rs.40 |
| 15. | Non violence and vegetarianism | Rs.40 |

# శంకరాచార్యుల వారి
# బ్రహ్మం అంటే?

శంకరాచార్యుల వారు బ్రహ్మం గురించి, బ్రహ్మం యొక్క గొప్పతనం గురించి ఎన్నో విషయాలు తెలియజేశారు.

సహజంగా మనం ఈ సృష్టిలో ఉన్న ఎన్నిటినో గొప్పవి అనుకుంటూ ఉంటాం. కానీ, ఇంత గొప్ప సృష్టినే సృష్టి చేసినటువంటి ఆ బ్రహ్మం ఇంకెంత గొప్పవాడో అర్థం చేసుకోండి. సృష్టించడమే కాదు, ఈ సృష్టిని నడిపించడమే కాదు ఆయనే ఈ సృష్టికి ఆధారం. అంటే ఆయన ఉంటేనే ఈ సృష్టి ఉంటుంది, ఆయన లేకపోతే ఈ సృష్టి అదృశ్యమైపోతుంది.

ఆయన అన్నిటా, అంతటా వ్యాపించి ఉన్నాడు. అందరి శరీరాల్లో ఉన్న ఆత్మే ఆ పరబ్రహ్మం. ఆయన్నే సృష్టికర్త అని, అల్లా అని, తండ్రి అని, భగవంతుడని అనేక పేర్లతో పిలుస్తారు.

అంతటి గొప్పవాడైనటువంటి ఆ బ్రహ్మం గురించి శంకరాచార్యుల వారు చాలా లోతుగా, విపులంగా వివరించారు. ఇది అర్థం చేసుకుంటే మనం కూడా ఆ బ్రహ్మం మీద ఆసక్తి చూపిస్తాం అంటే ఆత్మ మీద ఆసక్తి చూపిస్తాం. ఆసక్తి ఎప్పుడైతే పెరిగిందో ఈ ధ్యానం ఇంకా ఆసక్తిగా చేస్తాం. ఎంతో శ్రద్ధ పెడతాం. ఒక రకంగా చెప్పాలి అంటే జీవితాన్ని ధన్యం చేసుకుంటాం. అంటే జీవితంలో పొందవలసింది పొందుతాం. ఆ బ్రహ్మాన్ని సాక్షాత్కరించుకుంటే తప్ప మోక్షం లభించదు అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

అందుచేత శంకరాచార్యుల వారు ఆ బ్రహ్మం యొక్క గొప్పతనము, లక్షణాలు వివరించారు. అవి తెలుసుకుందాం.

**"చూసేది, వినేది అంతా కూడా బ్రహ్మం కంటే వేరుగా లేదు. ఆత్మజ్ఞానం కలుగగానే ప్రపంచమంతా సచ్చిదానంద స్వరూపమైన అద్వైత**

బ్రహ్మంగా కనబడుతుంది”.

ఇక్కడ మనం ఈ కంటితో ఎంతమందినో, ఎన్నిటినో చూస్తున్నాం. మన కంటికి కనిపించేంత వరకు ఎన్నో లోకాలు అంటే సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, నవగ్రహాలు ఇలా ఎన్నో చూస్తున్నాం. అలాగే కనిపించనివి కూడా ఎన్నో ఉన్నాయి అని తెలుసుకుంటున్నాం.

ఇవన్నీ కూడా బ్రహ్మం కంటే వేరుగా లేవు. అన్నీ ఆయనే అని తెలుసుకోవాలి. నువ్వు ఏవైతే చూస్తున్నావో అన్నీ బ్రహ్మే. మనం చూస్తున్నవన్నీ కూడా ఆ బ్రహ్మం నుంచే ఉద్భవించాయి, అంటే ఆయనే సృష్టించాడు.

ఆయన నుంచే అంటే ఆయనలో భాగాలే, ప్రత్యేకించి వేరే ఏమీ లేవు, ఎక్కడి నుంచో రాలేదు. ఒక సాలె పురుగు తన నుంచే ఒక సాలె గూడుని నిర్మిస్తుంది, వేరే మెటీరియల్ ఎక్కడ నుంచో తీసుకుని రాదు. తన నుంచి వచ్చిన దాంతోనే నిర్మిస్తుంది. అలాగే ఆ బ్రహ్మం నుంచే అంటే ఆత్మ నుంచే సమస్త సృష్టి, సమస్త లోకాలు, సమస్త జీవరాశులు ఉద్భవించాయి. ఇవన్నీ కూడా బ్రహ్మం కంటే వేరుగా లేవు. అందుకే పెద్దలు చెప్తారు అన్నీ భగవంతుడే, అంతా భగవంతుడే, ఆయన కానిది, ఆయన లేనిది అంటూ ఏదీ లేదు అని చెప్తారు.

మనం గొప్ప గొప్పగా అనుకునేవి, వినేవి, తెలుసుకునేవి ఏవైతే ఉన్నాయో అవన్నీ బ్రహ్మమే. బ్రహ్మం గురించి ఇంకా ఎన్నెన్నో తెలుసుకోవడానికే మానవులు ఎంతో అధ్యయనం చేస్తున్నారు. శంకరాచార్యుల వారు నువ్వు దేని గురించి వింటున్నావో అంతా బ్రహ్మమే నాయనా, ఆయనకంటే వేరుగా ఏమి లేదు. ఆత్మజ్ఞానం కలగగానే ప్రపంచమంతా సచ్చిదానంద స్వరూపమైన అద్వైత బ్రహ్మంగా కనబడుతుంది అన్నారు.

ఇది సామాన్యులకి అర్థం కాకపోవచ్చు. అది వేరు, ఇది వేరు,

వాడు వేరు, వీడు వేరు, ఆ జంతువు వేరు, ఈ జంతువు వేరు అనే భావాలతో ఉంటారు. వేరు వేరనే భావాలతోటే ఈ ద్వేషాలు, అసూయలు, కక్షలు కార్పణ్యాలు ఇవన్నీ ప్రదర్శిస్తున్నారు. మీరు ఎప్పుడైతే ఆత్మజ్ఞానం పొందుతారో అప్పుడు తెలుస్తుంది. మొత్తమంతా ఆ సచ్చిదానంద స్వరూపం. సత్ చిత్ ఆనందం అంటే సత్యమైన, చైతన్యవంతమైన, ఆనందమైనటువంటి అద్వైత బ్రహ్మం, అంటే వేరుగా లేనటువంటి బ్రహ్మంగా మీరు తెలుసుకోగలుగుతారు.

మీరు ఈ స్థితికి వచ్చేదాకా జన్మలు తీసుకుంటూనే ఉంటారు. అందుచేత జన్మలు లేని స్థితి పొందాలి అంటే బ్రహ్మం గురించి, బ్రహ్మం యొక్క గొప్పతనం గురించి తెలుసుకోవాలి. అందుచేత జ్ఞానం కలిగేదాకా అన్నీ వేరు వేరుగా అనిపిస్తుంది. జ్ఞానం పొందాక సమస్తమూ ఒకటే అనేటటువంటి విషయం అర్థమవుతుంది. ఆయన ఇంకా ఏమి చెప్పారంటే?


**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

::1::

**"బ్రహ్మాన్ని ప్రపంచంలో ఉన్న సామాన్య లక్షణాలతో పరిశీలించడానికి వీలు కాకుండా విలక్షణంగా ఉంటుంది. బ్రహ్మం లేకుండా ఈ ప్రపంచంలో ఏదీ లేదు. బ్రహ్మం కంటే వేరుగా ఈ ప్రపంచంలో ఏదైనా గోచరించినట్లయితే అది ఎండమావిలోని నీటి వలే అసత్యమైనదే"** అన్నారు.

ఎందుకు మనం ఇది తెలుసుకోవాలి? జ్ఞానం పెంచుకోవడానికే, జ్ఞానవంతులు కావడానికే, దుఃఖం నుంచి బయట పడడానికే. వేరు వేరుగా ఉందని భావిస్తే నువ్వు దుఃఖంలోనే ఉంటావు. నీకు భిన్నంగా ఏదీ లేదు, ఉందని భావించావా! నీకు దుఃఖమే. అందుకే పత్రిగారు **"నీలో వీసమెత్తు దుఃఖం ఉన్నా నువ్వు అజ్ఞానంలో ఉన్నట్టే"** అన్నారు. వేరే అనుకుని నువ్వు ఏది చేసినా దాని ఫలితంగా దుఃఖం పొందుతావు.

అందుకే ఆయన అన్నారు. ఈ బ్రహ్మాన్ని ప్రపంచంలో ఉన్నటువంటి సామాన్య లక్షణాలతో పరిశీలించడానికి వీలు కాకుండా విలక్షణంగా ప్రత్యేక మైనదిగా కనిపిస్తుంది. అంటే అన్నీ ఆయనే అయినప్పుడు నువ్వు ఆ బ్రహ్మాన్ని దేనితో పోలుస్తావు? నీకున్న మామూలు జ్ఞానంతో బ్రహ్మాన్ని ఎలా తెలుసుకోగలవు?

అందుచేత ఆ జ్ఞానం సంపాదించుకోవాలి. అందుచేత బ్రహ్మం లేకుండా ఈ ప్రపంచంలో ఏదీ లేదు, బ్రహ్మం కంటే ఈ ప్రపంచంలో ఏదైనా గోచరించినట్లయితే అది ఎండమావిలో నీటి వలె అసత్యమైనది. బ్రహ్మం కాకుండా నీవు ఏదైనా చూడగలిగితే ! ఆలోచించాలి.

బ్రహ్మం కాకుండా ఉన్నది నువ్వు ఏదైనా కనిపెట్టు. ప్రపంచమంతా తిరుగు, ఎన్నో చూడు, సముద్రాల్లో చూడు, ఆకాశంలో చూడు, భూమిమీద చూడు, చంద్రుడిలో చూడు, సూర్యుడిలో చూడు, తిరుగు బ్రహ్మం కాకుండా వేరుగా ఈ ప్రపంచంలో నీకు ఏదైనా కనిపిస్తే అది ఎండమావిలో నీరు వలె అసత్యమైనది.

మీరు దూరంనుంచి ఎండమావి చూసినప్పుడు  నీరు ఉన్నట్టుగా అనిపిస్తుంది, కానీ నిజంగా దగ్గరికి వెళ్తే నీరే ఉండదు, కానీ నీరు ఉంది అనుకుంటాం, అంటే లేనిది వుందని అనుకుంటాం, ఇదీ అంతే. ఆయనకి భిన్నంగా ఇంకొకటి ఏదైనా వుంటే అది ఎండమావి లాంటిదే అని చెప్పారు శంకరాచార్యులవారు.

ఇది మీకు అర్థమైతే, మీరు ఆ రకంగా ప్రవర్తించగలిగినట్లయితే, మీకు ఇంక జన్మే ఉండదు. కానీ ఊరికే అనుకుంటున్నాం, చదువుతున్నాం, తెలుసుకుంటున్నాం కాని, ఆచరణలో పెట్టుకోలేకపోతున్నాం.

ఒకసారి శంకరాచార్యుల వారు గంగా నదిలో స్నానం చేసి తిరిగి వెళ్తుంటే దారిలో ఒక ఛండాలుడు ఎదురయ్యాడు. ఈయన శిష్యులు గురువు గారు వస్తున్నారు ప్రక్కకి తప్పుకోమన్నారు. శంకరాచార్యులు కూడా ప్రక్కకి తప్పుకో అన్నారు. అప్పుడు ఛండాలుడు అడిగాడు దేన్ని తప్పుకో మంటున్నావు? ఈ దేహాన్నా లేకపోతే దేన్ని? నువ్వు ఎందులో గొప్ప అన్నాడు.

ఏ పంచభూతాలతో ఈ శరీరం తయారు చేయబడిందో! నీ శరీరము కూడడా దాని తోటే తయారు చేయబడింది. ఏ ఆత్మ అయితే ఈ శరీరంలో వుందో! అదే నీ శరీరంలో ఉంది. నువ్వు ఎందుకు గొప్ప? దేంట్లో గొప్ప? ఇవన్నీ అడిగేసరికి శంకరాచార్యుల వారికి అర్థమైంది. ఈయన సామాన్యుడు కాదు. ఇప్పటిదాకా నేను వాడు వేరు అనుకున్నాను, వాడూ పరబ్రహ్మస్వరూపమే నాకంటే తక్కువ ఎలా అవుతాడు? అని గ్రహించి ఛండాలుడి కాళ్ళ మీద పడ్డాడు.

ఇప్పుడు మీరు చేసే సాధనలో ఆ స్థాయికి రావాలి. ఈ అరిషడ్ వర్గాలు కానీ, ఈ లక్షణాలు కానీ, గుణాలు కానీ, మీలో ఇంకా కలుగుతున్నాయి అంటే, వీడికంటే వాడు గొప్పవాడు, వాడికంటే వీడు గొప్పవాడు అని వాళ్ళనీ, వీళ్ళనీ విమర్శిస్తున్నారంటే, వీళ్ళు ఇలాంటివారు అని నిర్ణయాలు చేస్తున్నారంటే ఇంకా మీకు బ్రహ్మం అర్థం కాలేదని లెక్క. ఇంకా ఎదగలేదని లెక్క. ఇంకా

మీ సాధన ఆ స్థాయికి రాలేదని లెక్క. మీ జ్ఞాన పరిధి పెరగలేదని లెక్క. అందుచేత ఆ స్థితికి మీరు ఎదగాలి.

బ్రహ్మం కంటే వేరుగా, భిన్నంగా ఈ ప్రపంచంలో ఏదీ లేదు, అంతా ఒకటే. నేను ఏదైతే అయి ఉన్నానో, అన్నీ అవే అనే స్థాయికి రావాలి. మీరు చేసే ధ్యానము, మీరు పొందే జ్ఞానము ఆ స్థాయిలో ఉండాలి.

పత్రి గారు అదే చెప్తారు. వాడు వేరు, వీడు వేరు అనుకుంటూ వాడి మీద అసూయ పడుతూ, వీడి మీద కక్ష కడుతూ ఉంటే నీకు ఏం అర్థమైంది? నీ దగ్గర ఏం జ్ఞానం ఉంది? ఎంత తెలివి తక్కువ తనం అది. ఇందులోకి రాకపోతే సహజం, పత్రి గారి మార్గంలోకి వచ్చి ఇంకా వేరు వేరు అన్నట్టు ద్వేషాలు, అసూయలు, కక్షలు, కార్పణ్యాలు ప్రదర్శిస్తున్నారు అంటే ఎంత అజ్ఞానంలో వున్నరో అర్థం చేసుకోవచ్చు.

ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలోనే కాదు, సృష్టిలో ఎక్కడికి వెళ్లి, ఎన్ని తెలుసుకుంటున్నా సమస్తమూ ఆయనే. రకరకాల రూపాలు ఉన్నాయి కానీ అన్నీ ఆయనే. కుండలు వేరు అన్నీ మట్టే. ఆభరణాలు వేరు అన్నీ బంగారమే. ఇదే మనం తెలుసుకోవాల్సింది. ఆయన గొప్పతనం గురించి తెలుసుకుంటే మన ప్రవర్తనలో ఎంతో మార్పు వస్తుంది.

**"అగ్ని బాగా ఎర్రగా కాల్చిన ఇనుప ముద్దలో.. తాను కాంతివంతంగా ప్రకాశించే విధంగా, బ్రహ్మం బాహ్యాభ్యాంతరాలు వ్యాపించి సమస్త ప్రపంచాన్ని తాను ప్రకాశింప చేస్తూ వ్యాపించి ఉన్నాడు".**

ఇప్పుడు చూడండి ఇనుప ముద్దల్ని రకరకాల ఆకారాలుగా తయారు చేయడానికి ముందు ఎర్రగా కాలుస్తారు. అప్పుడు వాటిని ఊసలు కిందా, రేకులు కిందా, ఇంకా రకరకాల ఆకారాలలో వంచుతూ ఉంటారు. కాల్చిన తర్వాత అది సాగుతుంది, వెడల్పుగా పాకుతుంది. కానీ, అలా ఎర్రగా కాల్చినటువంటి ఇనుప ముద్దని కనుక మీరు చూసినట్లయితే ఆ ఇనుప ముద్ద లోపల ఎంతో కాంతి ఉంటుంది. అది ఎంతో ప్రకాశవంతంగా ఉంటుంది.

ఆ ఇనుము మామూలుగా ఉన్నప్పుడు నల్లగా ఉంటుంది, కాంతి ఉండదు. కానీ కాల్చిన తరువాత అపారమైన కాంతితో ప్రకాశిస్తూ ఉంటుంది. అదే విధంగా బ్రహ్మం ఈ బాహ్యంలో ఉన్న వాటినే కాదు అంతరాల్లో ఉన్న వాటిని కూడా ప్రకాశింప చేస్తూ.. వ్యాపించి ఉంది అని చెప్తున్నారు.

అంటే బయటకి కనిపించేవాటికే కాదు కనిపించని వాటికి ఉండే ప్రకాశం అంతా ఆయనదే అని చెప్తున్నారు. మీరు చూడండి సూర్యుడు రాకపోతే సమస్త లోకాలు చీకటిమయం. కానీ సూర్యుడు రాగానే వెలుగుతో వెలిగిపోతుంది. అంత ప్రకాశవంతమైన వాడు సూర్యుడు. ఇక్కడ గమనించవలసింది ఏమిటంటే? ఆ సూర్యుని యొక్క ప్రకాశానికి కారణం కూడా బ్రహ్మమే. బ్రహ్మ వల్లే సూర్యుడు అలా ప్రకాశిస్తున్నాడు.

మరి ఒక్క సూర్యుడే అంత ప్రకాశంగా ఉంటే కోటి సూర్యుళ్ళు కలిపితే ఎంత ప్రకాశమో! ఆలోచించండి. అంత ప్రకాశం బ్రహ్మది. ఆయన కోటి సూర్యుళ్ళ కాంతి కలవాడు. ఆయన్ని వర్ణించలేము. అంతటి ప్రకాశమైన బ్రహ్మం అంటే ఆత్మ అందరి శరీరాలలో నిక్షిప్తమై ఉంది. అంత ప్రకాశం కలిగినవాడే ఆ బ్రహ్మం. ఆత్మ ఎప్పుడూ ప్రకాశిస్తూ ఉంటుంది కాబట్టి జ్యోతి తో పోలుస్తారు. ఆత్మ తరగనటువంటి ప్రకాశం కలది.

అందుకే మీరు చూడండి గుళ్ళల్లో అఖండ జ్యోతి వెలిగిస్తారు. అది ఎప్పుడూ వెలుగుతూ ఉండాలి అంటారు. దానిని ఆరనివ్వరు, ఆరితే అరిష్టం అంటారు. దానికి ముఖ్య కారణం గుడి అన్నది మానవ దేహానికి ప్రతిరూపం. మానవ దేహాన్ని ప్రతిబింబించే విధంగా గుడిని రూపొందించారు. ఈ శరీరాన్ని గుడితో పోలుస్తారు. ఈ శరీరంలోపల ఉన్న దైవాన్ని అంటే ఏ బ్రహ్మం అయితే అన్నిటినీ ప్రకాశింప చేస్తుందో అటువంటి ఆ బ్రహ్మాన్ని, అంటే ఆత్మని అఖండ జ్యోతితో పోలుస్తారు.

గుళ్లో అందుకే జ్యోతి ఉంటుంది. చూడండి ఈ ఆత్మ జ్యోతి ఆరిపోయింది అంటే వాడు చనిపోయాడు అని చెప్పుకుంటారు. అందుచేత అది ఎప్పుడు ఆరకూడదు. ఇది ఆరకుండా ఉండాలనే చెప్పడానికే ఆ జ్యోతి అక్కడ ఉంచడం జరిగింది. అలాగే ఈ శరీరంలో ఓంకార నాదం వినిపిస్తూ వుంటుంది, అదే గుడిలో మ్రోగే గంట, అలా ఈ పంచభూతాల ప్రతిరూపమే ఈ శరీరం.

ఎముకలు ఇవన్నీ భూమికి, అగ్ని అంటే వేడి మీరు గమనిస్తే ఎవరి శరీరమైనా వెచ్చగా ఉంటుంది. శరీరంలో 75 శాతం నీరు ఉంటుంది, అలాగే వాయువు ఎప్పుడు సంచరిస్తూనే ఉంటుంది. అలాగే ఆకాశతత్వమైన మనసు కూడా శరీరంలో ఉంటుంది. అంటే దేహానికి ప్రతిగా తయారు చేయబడిందే గుడి. శరీరంలో ఉన్న ఆత్మే ఆ గుడిలో ఉన్న విగ్రహం. ఈ విషయం తరతరాలు మానవులు మర్చిపోకూడదనే ఆ రకంగా గుడులు తయారు చేశారు. గుడులు నిర్మించడానికి కారణం అదే.

లేకపోతే దేవుడు ఎవరో? ఎక్కడున్నాడో? ఎలా తెలుస్తుంది? తెలుసుకోవడం కూడా చాలా కష్టమే. అందుచేత మళ్ళీ ఈ యొక్క మేధస్సుతో ఆ రకమైన ఆకారం తయారు చేయడం జరిగింది. అందుకే అన్నారు కదా?

**"దేహో దేవాలయో ప్రోక్తః జీవో దేవో సనాతనః"**

అంటే ఈ దేహమనే దేవాలయంలో ఉన్న జీవుడే దేవుడు అని చెప్పడం కూడా జరిగింది. అందుచేత అంత గొప్పదైనటువంటి బ్రహ్మం యొక్క విషయాలు తెలుసుకోవాలి.

## ::3::

ఆయన ఇంకా ఏమి చెప్పారంటే?

**"దేని కాంతి చేతనైతే సూర్యాదులు ప్రకాశిస్తున్నారో, దేనిని ఆ సూర్యాదులు ప్రకాశింప చేయలేరో, దేని చేతనైతే సమస్తమైన జగత్ అంతా ప్రకాశిస్తుందో అదే బ్రహ్మం అని తెలుసుకో"** అన్నారు.

దేని కాంతి చేతనైతే సూర్యాదులు అంటే సూర్యుడు గాని, మిగతా లోకాలు కానీ ప్రకాశిస్తున్నాయో ఆయన లేకపోతే అన్నీ ప్రకాశహీనమే. అంటే ఆయన వల్ల ఈ సూర్యుడు, ఇవన్నీ ప్రకాశిస్తున్నాయి. ఆయన లేకపోతే వీళ్ళకి ఆ ప్రకాశమే లేదు. వాళ్ళు దేన్నీ ప్రకాశింప చేయలేరు కూడా.

అలాగే జగత్తు అంతా కూడా ఆ బ్రహ్మం వల్లే ప్రకాశిస్తుంది అన్నారు. ఆ బ్రహ్మాన్ని ఆరాధిస్తే సమస్త లోకాలలో ఉన్నటువంటి సమస్త దేవతలను ఆరాధించినట్టే. అందుకే దేని గురించి తెలుసుకుంటే ఇంక తెలుసుకోవలసిన అవసరం ఉండదో దాన్నే తెలుసుకోవాలి అంటారు.

మరి దేని గురించి తెలుసుకోవాలి? బ్రహ్మం గురించి తెలుసుకోవాలి. బ్రహ్మం అంటే ఆత్మ. ఆత్మ ఎక్కడుంది? అంతరంలో ఉంది. అంతరంలో ఉన్న ఆత్మను తెలుసుకోవాలంటే  ఏం చెయ్యాలి? అంతరంలోకి వెళ్ళాలి. ఆ అంతరంలోకి ఎలా వెళ్లాలి? వెళ్లే మార్గమే పత్రి గారు మనకు బోధించినటువంటి "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

ఇప్పుడు మనకి సత్యం అంటే ఎంత గొప్పదో అర్థమైంది. అందుచేత ఖచ్చితంగా ఆత్మను అంటే సత్యాన్ని ఆశ్రయించాలి. ఎందుకంటే బ్రహ్మమే అంటే సత్యమే ఉండేది. ఇంక ఏదీ ఉండదు. అనాత్మలన్నీ అదృశ్యమైపోతాయి. బ్రహ్మం ఒక్కటే సత్యమైనది. ఆ సత్యమైన దానిని ఆశ్రయించిన వారికంటే అదృష్టవంతులు ఇంకెవరూ లేరు. అందుకే పత్రి గారు విగ్రహారాధన వద్దు సత్యారాధనే చేయండి అన్నారు. సత్యం కంటే గొప్పది ఏదీ లేదు. సత్యం నుంచే అన్నీ ఉద్భవించినియ్యి, ఆ సత్యమే ఆత్మ.

ఆత్మను ఆశ్రయించే మార్గమే "శ్వాస మీద ధ్యాస". ఇక్కడ మానవుడు

అంటే మూడు. శరీరము, మనసు, ఆత్మ. ఈ ఆత్మను ఆశ్రయించాలి అంటే మొదట కళ్ళు మూయాలి అప్పుడు శరీరంలో ఉన్న మనసుతో వుంటారు. వెంటనే ఆలోచనలు వస్తాయి, ఆలోచనలు కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" పెడితే ఆలోచనలు ఆగిపోతాయి. అలా మనసు పని చేయిని స్థితిలో మీరు ఆత్మతో వుంటారు. అంటే ఆత్మను ఆశ్రయించినట్లు.

మ్యూజిక్‌లో గాని, గైడింగ్లో గానీ కళ్ళు మూసుకుంటారు ఆలోచనలు వస్తాయి, మ్యూజిక్ పెడతారు మనసు పని చేస్తుంది. మనసు దగ్గరే ఆగిపోతారు. గైడింగ్ లో కూడా మనసు దగ్గరే ఆగిపోతారు. ఇంకా ఏ రకమైన ధ్యానంలో అయినా మనసు దగ్గరే ఆగిపోతారు. ఆత్మను ఆశ్రయించలేరు. అందుచేత అంత గొప్ప ఆ బ్రహ్మాన్ని ఆశ్రయించే మార్గమే ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

ఇది అర్థం చేసుకుంటే "శ్వాస మీద ధ్యాస" తప్ప ఇంకేమి చేయరు. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ సీనియర్ మాస్టర్లు అనుకునేవాళ్లకి కూడా సత్యం మీద అవగాహన లేదు. అవగాహన ఉంటే అలా మాట్లాడరు, అలా చేయించరు. వాళ్ళు ఊరికే కళ్ళు మూయిస్తారు తప్ప మనసు మూయించరు. మనసు మూస్తే గాని బ్రహ్మం అవగతం కాదు.

అందుచేత ప్రతి ఒక్కళ్ళు తెలుసుకోండి. సూర్యుడు, సమస్త లోకాలు ఆ బ్రహ్మం చేతే ప్రకాశింప బడుతున్నాయి. ఈ సూర్యుని ప్రకాశం చేతనే మళ్ళీ చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. సూర్యుని వైపు తిరిగి ఉన్న భూమి పగలును అనుభవిస్తే, సూర్యకాంతి పడనటువంటి భూమి రాత్రిని అనుభవిస్తుంది.

అసలు బ్రహ్మమే లేకపోతే సృష్టే లేదు. ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి అనుకుంటాం కానీ ఉన్నది ఆయనే ఇంకొకటి లేదు..అందుచేత అంతా ఆయన ప్రమేయంతో సృష్టించబడింది, ప్రకాశింపబడుతుంది, నడపబడుతుంది.

::4::

**"సూక్ష్మం కానిది, స్థూలం కానిది, పొట్టి కానిది, పొడుగు కానిది, పుట్టుక లేనిది, మార్పు లేనిది, రూపం లేనిది, గుణం లేనిది, వర్ణం లేనిది, నామం లేనిది ఏదో అదే బ్రహ్మం అని ధ్యానించు" అన్నారు.**

ఇక్కడ సృష్టికి మూలమైన, సృష్టికి ఆధారమైన, సృష్టిని నడిపిస్తున్నటు వంటి ఆ బ్రహ్మాన్ని ధ్యానించమన్నారు. ఆ బ్రహ్మం యొక్క లక్షణాలు ఆయన చెప్పడం జరిగింది. ఈ బ్రహ్మం సూక్ష్మమా అంటే? సూక్ష్మము కాదు. సృష్టి అంతా ఉంటే సూక్ష్మం ఎలా అయింది! స్థూలమా అంటే? స్థూలమూ కాదు. మరి ఒక శరీరంలో ఉన్నటువంటి కణాల కంటే కూడా కనిపించనటు వంటి సూక్ష్మ రూపంలో ప్రతి శరీరంలో ఉంది.

పొట్టి కానిది – అదేమీ పొట్టిగా ఉండదు.

పొడుగు కానిది – పొడుగుగా ఉంటుందా అంటే? పొడుగూ కాదు.

పుట్టుక లేనిది – దేనికైనా ఎవరికైనా పుడుతుందా అంటే? దేనికీ పుట్టదు, ఎవరికీ పుట్టదు, అసలు పుట్టుకే లేదు.

మార్పు లేనిది – ఏ రకమైన మార్పూ లేదు. బాల్యంలో ఒక రకంగా, యవ్వనంలో ఒక రకంగా, వార్ధక్యంలో ఒక రకంగా మార్పులు చెందదు. ఆ బ్రహ్మానికి మార్పు లేదు. ఆదిలోనూ, మధ్యలోనూ, అంతంలో కూడా అలాగే ఉంటుంది. అంటే సృష్టి ఏర్పడకముందు, సృష్టి ఏర్పడిన తర్వాత, సృష్టి అంతమైపోయినా మార్పు ఉండదు. ఈ విషయాన్ని భగవద్గీతలో 10వ అధ్యాయంలో 20వ శ్లోకం శ్రీకృష్ణుల వారు అర్జునునితో చెప్పారు.

**శ్లో॥ అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ॥**
**అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ॥ (భ.గీ.10-20)**

అర్జునా నేను ఆత్మను, సమస్త భూతాల్లో స్థితమై ఉన్నాను. నేను ఈ సృష్టి ఏర్పడక ముందూ ఉన్నాను, సృష్టి నడుస్తున్నప్పుడూ వున్నాను, చివరికి ఈ సృష్టి అంతమైన కూడా ఉంటాను అన్నాడు. అందుచేత ఏ రకమైన మార్పు

లేదు. బాల్యం, యవ్వనం, కౌమారం, వార్ధక్యం ఇటువంటి మార్పులు ఏమీ లేవు.

రూపం లేనిది – ఏ రకమైన రూపం లేదు. ఈ రూపం అని చెప్పి మనం నిర్ణయిద్దాం అంటే అసలు రూపం ఉంటే కదా! ఏ రూపమూ లేదు. ఆయన్ని దేనితోనూ పోల్చలేము, అందుకే ఆయన గురించి వర్ణించడము చాలా కష్టం అంటారు పెద్దలు.

మానవ ఇంద్రియాలతో బ్రహ్మాన్ని తెలుసుకోవడం అసాధ్యం, అసంభవం. లోకంలో అంతా ఈ ఇంద్రియాలతో ఆయన్ని తెలుసుకోవాలను కుంటారు, ఈ కళ్ళతో చూడాలని అనుకుంటారు. అసలు ఈ మానవ ఇంద్రియాలకి ఆ శక్తే లేదు. జ్ఞానేంద్రియాలకీ లేదు, కర్మేంద్రియాలకీ లేదు. అంతర్ ఇంద్రియమైన మనస్సుకు కూడా లేదు.

కంటికి కనపడదు, స్పర్శిద్దాం అంటే లభ్యం కాదు. ఏమైనా వినిపిస్తుందా అంటే వినిపించదు. ఎవరి మాటల ద్వారా అయినా విందామంటే అదీ సాధ్యం కాదు. పోనీ మనసుతో తెలుసుకుందాం అంటే మనసు వల్ల కూడా కాదు.

అందుకే అంటారు ఆ పరబ్రహ్మను తెలుసుకోవాలి అంటే ఇంద్రియాతీత స్థితికి చేరుకోవాలి. ఇంద్రియ స్థితిలో పరబ్రహ్మను తెలుసు కోవడం అసాధ్యం, అసంభవం. మరి ఇంద్రియాతీత స్థితికి అంటే ఇంద్రియాలు పని చేయని స్థితికి ఎలా వెళ్తాం? ఆ మార్గమే పత్రిగారు మనకు అందించిన ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

ముందు ధ్యానంలో కూర్చునేటప్పుడు కర్మేంద్రియాలని, జ్ఞానేంద్రియాలని కూడా కట్టేస్తాం. అంటే కాళ్ళు, చేతులు కట్టేస్తాం. కళ్ళు, నోరు మూసేస్తాం. "శ్వాస మీద ధ్యాస" వుంచి అంతరేంద్రియమైన మనసును కూడా కట్టేస్తాం. ఇక్కడ మనసు పని చేయని స్థితిలో ఆత్మతో ఉంటాం. ఇప్పుడు ఆ ఆత్మ, ఆ బ్రహ్మం అన్నది అనుభూతికి వస్తూ ఉంటుంది.

అలా కొన్ని రోజులు, సంవత్సరాలు ఉండగలిగినప్పుడు ఎవరైనా ఆత్మానుభూతి ఖచ్చితంగా పొంది తీరుతారు, అందులో సందేహం లేదు.

కానీ ఈ గైడింగ్లు, మ్యూజిక్లు పెడితే కళ్ళు మూసుకుంటారు, ఎవరో మాటలు చెప్తూ ఉంటే లేదా మ్యూజిక్ పెడితే వీళ్ళు మనసుతో వింటూ ఉంటారు. ఇక్కడ మనసు అనే ఇంద్రియం పనిచేస్తుంది కాబట్టి బ్రహ్మాన్ని తెలుసుకోలేరు, అసాధ్యం. అందుకే ఒక్క "శ్వాస మీద ధ్యాసే" చాలా గొప్పది అని చెప్పడానికి కారణం.

ఆయన అతీంద్రియుడు, ఇంద్రియాలకి లభ్యం కాడు. అతీంద్రియ స్థితిలోనే ఆయన్ని దర్శించగలం. ఎప్పుడైతే ఇంద్రియాలన్నీ కట్టేసి తీవ్రంగా సాధన చేస్తామో ఈ రెండు కళ్ళు పని చేయకపోయినా, దివ్య నేత్రం అంటే మూడో కన్ను తెరుచుకుంటుంది. దాని ద్వారా బ్రహ్మాన్ని అంటే ఆత్మను తెలుసుకోగలుగుతాం, దానికే ఆ శక్తి ఉంది.

అందుకే మీరు చూడండి భగవద్గీతలో విశ్వరూప సందర్శన యోగం లో అర్జునుడికి శ్రీకృష్ణుల వారు తన అసలు రూపాన్ని చూపిస్తాడు. ఇప్పుడు నువ్వు ఏదైతే చూస్తున్నావో అది నేను కాదు నా అసలు రూపం చూపిస్తాను చూడు అని చెప్పి ఆ విశ్వరూపం చూపించాడు. అప్పుడు అర్జునుడు ఆ తేజస్సు, ఆ కాంతి  చూడలేకపోయాడు, కళ్ళు పోయినట్టుగా అనిపించింది.

కోట్ల మైళ్ళ దూరంలో ఉన్నా కూడా ఒక సూర్యుని కాంతినే మనం చూడలేకపోతున్నామే, మరి ఆ బ్రహ్మం అంటే ఆత్మ అంటే కోటి సూర్యుళ్ళ కాంతి కలిగిన బ్రహ్మాన్ని ఎలా చూస్తారు? అందుకే అర్జునుడు కృష్ణా.. నా వల్ల కావట్లేదు నేను చూడలేక పోతున్నాను  అన్నాడు. అప్పుడు అర్జునుడికి తన దివ్య నేత్రాన్ని ఇవ్వడం జరిగింది. అప్పుడు ఆ దివ్య నేత్రంతో చూడగలిగాడు. అందుచేత ఈ చర్మ చక్షువులు కానీ, మనోచక్షువు కానీ బ్రహ్మాన్ని చూడలేవు అన్నది తెలుసుకోవాలి.

వర్ణం లేనిది – తెలుపు, నలుపు అనేది లేదు.

నామం లేదు – బ్రహ్మానికి ఒక పేరు అంటూ లేదు. అందుకే ఎవరికి నచ్చిన పేర్లు పెట్టుకొని వాళ్ళు పిలుస్తున్నారు. హిందువులు పరబ్రహ్మ అంటారు, ముస్లింలు అల్లా అంటారు, క్రిస్టియన్లు తండ్రి అంటారు, ఇలా ఒక్కొక్కళ్ళు ఒక్కో పేరు పెట్టుకొని ఆయన్నే పిలుస్తారు. ఈ పేర్లు తేడా ఉండడం

వల్ల వాళ్ళ దేవుడు వేరు, మా దేవుడు వేరు అని అనుకుంటారు. పేర్లు వీరు పెట్టుకున్నారు కానీ ఆయనకి అసలు పేరే లేదు.

గుణం లేదు – తమోగుణం అని, రజోగుణం అని, సాత్విక గుణం అని మానవుడికి ఉంటాయి కానీ ఆయనకు లేవు.

మరి అటువంటి బ్రహ్మాన్ని, అంత గొప్పవాడిని ధ్యానించు అని చెప్పారు శంకరాచార్యుల వారు. ధ్యానం చేయడం అంటే ధ్యాస ఉంచడం. మీరు దేని మీద ధ్యాస పెడితే ఆ ధ్యాసలో ఉన్నట్టు. మీరు మ్యూజిక్ వింటూ ఉంటే అది మ్యూజిక్ మీద ధ్యాస. మాటలు వింటూ ఉంటే మాటల మీద ధ్యాస. మంత్రాన్ని జపం చేస్తూ ఉంటే అది జపం మీద ధ్యాస. నామం చేస్తూ ఉంటే నామం మీద ధ్యాస.

వీటి మీద ధ్యాస పెడితే బ్రహ్మాన్ని ఏం పొందగలమండి! అందుచేత శంకరాచార్యుల వారు స్పష్టంగా చెప్పారు. ఇటువంటిది ఏదైతే ఉందో అదే బ్రహ్మం, దాన్నే ధ్యానించు అని అన్నారు. నిజంగా శంకరాచార్యుల వారు ఈ బ్రహ్మం గురించి చెప్పిన ప్రతి విషయాన్ని బాగా లోతుగా మనం అర్థం చేసుకోగలిగితే "శ్వాస మీద ధ్యాస" తప్ప ఇంకేది చేయరు.

ధ్యానం అంటే సాక్షాత్తు భగవంతుని మీద దృష్టి ఉంచడం. మనమందరం ఆ పనే చేస్తున్నాం. మరి మన సొసైటీలో పెద్ద పెద్ద మాస్టర్లే మ్యూజిక్ పెట్టి చేయిస్తున్నారు, మ్యూజిక్‌ని సమర్థిస్తున్నారు. పత్రిగారు చేయించారు కదా! అంటున్నారు. ఇలా ఏదో ఒక వంక పెట్టి బ్రహ్మాన్ని పట్టుకోకుండా అన్నింటిని పట్టుకుంటున్నారు.

డబ్బు కావాల్సినవారు మనీ మెడిటేషన్ చేస్తున్నారు. రోగాలు తగ్గాలి అనుకున్న వాళ్ళు సంకల్పం పెట్టి ధ్యానం చేస్తున్నారు. ఇలా ఎవరికీ నచ్చిన రీతిలో వాళ్ళు చేస్తున్నారు. కానీ శంకరాచార్యుల వారు ఆ బ్రహ్మం యొక్క లక్షణాలన్నీ చెప్పి ఆయన్నే ధ్యానించు అన్నారు.

అదేమి సూక్ష్మం కాదు, స్థూలం కాదు, పొట్టి కాదు, పొడుగు కాదు, పుట్టుకా లేదు, మార్పు లేదు, రూపం లేదు, గుణం లేదు, వర్ణం లేదు, నామం లేదు అన్నారు. మనం ఆయన్ని గుర్తుపట్టడానికి, తెలుసుకోవడానికి ఎన్ని

లక్షణాలు చెప్పారో చూడండి!

అసలు చాలామందికి బ్రహ్మం గురించి చెప్తూ ఉంటే ఆసక్తి ఉండదు. భౌతికమైన లాభాలు ఏవైనా చెప్తే మట్టుకు చాలా ఆసక్తి ఉంటుంది. అందుచేత ఎప్పుడూ బ్రహ్మం దృష్టిలో ఉన్నవాళ్ళు బ్రహ్మాన్నే పొందుతారు, రకరకాల దృష్టిలో ఉన్నవాళ్ళు రకరకాలు పొందుతూ ఉంటారు.

అందుకే యోగవాశిష్టంలో కానీ, భగవద్గీతలో కానీ ఏది మహత్తర మైనదో తెలుసుకొని దాన్నే ధ్యానించమన్నారు. ఈ సృష్టిలో మహత్తరమైనది ఏముంది? ఒక బ్రహ్మం తప్ప ఇంకేది లేదు. మరి మనమంతా "శ్వాస మీద ధ్యాస" ద్వారా ఆ బ్రహ్మం మీదే ధ్యాస ఉంచుతున్నాం.

**శ్లో॥ అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।**
**దేవాన్దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి ॥ (భ.గీ.7-23)**

తా:- ఈ అల్ప-జ్ఞానము కలిగిన జనులు పొందే ఫలము తాత్కాలిక మైనది. దేవతలను ఆరాధించే వారు ఆయా దేవతల లోకానికి వెళతారు, నా భక్తులు మాత్రం నన్నే చేరుకుంటారు.

యోగ వాశిష్ఠంలో

**శ్లో॥ దేవాన్దే వరుచోయాన్తి యక్షా యక్షా శ్రవజన్తిహి**
**బ్రహ్మ బ్రహ్మయజో యన్తి యదమచ్చం తథాప్రయేత్ ॥**

తా:- దేవతలను ధ్యానించే వారు దేవతలనే పొందుతారు. యక్షులను ధ్యానించేవారు యక్షులనే పొందుతారు. అలాగే బ్రహ్మాన్ని ధ్యానించే వారు బ్రహ్మాన్ని పొందుతారు. కనుక ఏది మహత్తరమైనదో దానినే పొందటానికి ప్రయత్నించాలి.

అందుచేత బ్రహ్మం కంటే మహత్తరమైనది లేదు. అందుచేత బ్రహ్మాన్ని పొందే ప్రయత్నం చెయ్యాలి. అంటే ఆత్మను పొందే ప్రయత్నం చెయ్యాలి. ఆ మార్గమే పత్రీజీ ఇచ్చిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

అందుచేత "శ్వాస మీద ధ్యాస" వుంచి ధ్యానం చెయ్యండి, బ్రహ్మాన్ని పొందండి.

::5::

**"పాల యందు వెన్న సర్వత్రా వ్యాపించి ఉంది. (అంటే పాలంతటా వెన్న ఉంది) అలాగే బ్రహ్మం సర్వవ్యాపకమై ఉంది. అందుచేత సమస్తమైన వస్తువులన్నీ ఆ పరబ్రహ్మం చేత పరివ్యాప్తమై ఉన్నాయి. ఆ పరబ్రహ్మం వలననే పనులన్నీ జరుగుతున్నాయి".**

శంకరాచార్యుల వారు బ్రహ్మం ఎక్కడ ఉన్నాడు అన్నదానికి ఏమని చెప్పారంటే? పాల యందు వెన్న సర్వత్రా వ్యాపించి ఉంది. మీరు ఒక కుండలో పాలు తీసుకుంటే పైకి వెన్నేమీ కనిపించదు. కానీ, దాన్ని చిలికితే వెన్న బయట పడుతుంది. అంటే ఆ పాలల్లో వెన్న కనిపించకపోయినా మొత్తం మీద వెన్న ఉంది. కొంత మధనం చేస్తే బయటకి వస్తుంది.

ఆ పాలల్లో ఈ వెన్న ఎక్కడ ఉంది? ఏదో ఒక పక్కనో, ఆ పైనో, కిందో కాదు అంతటా వ్యాపించి ఉంది. పాలలో ఏ భాగం తీసుకున్నా ఆ భాగంలో ఉంది. అలాగే బ్రహ్మం అంటే భగవంతుడు ఈ సృష్టి అంతా సర్వ వ్యాపకమై ఉన్నాడు. అంతటా ఉన్నాడు. ఎక్కడ లేడు? ఏ భాగంలో లేడు? బాగున్న దాంట్లో ఉన్నాడు, బాగోని దాంట్లోను ఉన్నాడు. ఆయన లేనిదంటూ ఏదీ లేదు.

ఇది అర్థం చేసుకోవాలనే ఒక గురువు తన శిష్యులకి ఈ ఆధ్యాత్మిక బోధ చేస్తూ.. వారు ఎంతవరకు నేర్చుకున్నారో తెలుసుకోవడానికి, వాళ్ళని పరీక్షించడానికి ఆ నలుగురు శిష్యుల్ని పిలిచాడు. పిలిచి ఏం చెప్పాడంటే? వాళ్ళకి ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్క అరటిపండు ఇచ్చి ఇది ఎవ్వరూ చూడకుండా తిని రావాలి అన్నాడు.

సరే అని చెప్పి నలుగురూ వెళ్ళారు. ఒకడు చీకటిగా ఉన్న ఒక గుహలోకి వెళ్ళాడు. ఇక్కడ ఎవ్వరు లేరు అని చెప్పి అక్కడ తిన్నాడు. ఇంకొకడు బహిరంగ ప్రదేశంలో చుట్టూ చూసి అక్కడ ఎవరూ లేరని అక్కడ తిన్నాడు. ఇంకొకడు ఇంట్లో తలుపులు వేసుకుని ఎవ్వరు లేరని నిర్ధారణ చేసుకుని వాడూ తిన్నాడు. కానీ నాలుగవ వాడు తినకుండా పట్టుకొచ్చేసాడు.

తర్వాత రోజు గురువుగారు తిన్నారా అని అడిగారు. అప్పుడు గురువుగారి దగ్గరికి వెళ్లి నేను అక్కడ తిన్నాను, నేను ఇక్కడ తిన్నాను అని ఒక్కొక్కరు ఒక్కొక్క చోట తిన్నామని చెప్పారు. కానీ ఒకడు తినలేదు. ఎందుకు తినలేదు అని అడిగితే మీరే చెప్పారు కదండీ భగవంతుడు సర్వవ్యాపి, ఆయన అన్నిటా, అంతటా ఉన్నాడని. ఆయన లేని ప్రదేశం ఎక్కడా లేనప్పుడు ఎక్కడని తినను? అందుకనే నేను తినలేకపోయాను అని చెప్పాడు.

అప్పుడు గురువుగారు నేను చెప్పినటువంటి సందేశాన్ని నువ్వు అర్థం చేసుకున్నావు అని వాడిని ప్రశంసించారు.

నిజంగా సరైన భక్తులు ఎవరు అంటే? భగవంతుడి యొక్క ఉనికిని తెలుసుకున్నవారే సరైన భక్తులు. మీరు గమనిస్తే చాలామంది గుళ్ళకు వెళ్ళినప్పుడు చాలా పవిత్రంగా ఉంటారు. వాళ్ళ మాటలు కానీ, చేతలు కానీ, అన్నీ చాలా భిన్నంగా ఉంటాయి. కానీ బయటికి వెళ్ళాక ఆ రకమైన పవిత్రత కనిపించదు. కేకలు వేసుకుంటారు, తిడతారు, విమర్శిస్తారు, ఎన్నో చేస్తారు. అంటే వాళ్ళ ఉద్దేశ్యం దేవుడు గుళ్లోనే ఉన్నాడని. సర్వత్ర ఉండే దేవుడు అంతటా ఉన్నప్పుడు ఎక్కడ లేడు!

ఆయన అంతటా ఉన్నప్పుడు అంతటా పవిత్రంగా ఉండాలి. అంతేగానీ ఒకచోట పవిత్రంగా ఉండి, ఇంకొక చోట పవిత్రంగా లేకపోతే భగవంతుని మీరు ఏమి అర్థం చేసుకున్నట్టు?

అలాగే ఆ విగ్రహం దగ్గరికే వెళ్లి దండం పెట్టుకొని కోరికలు చెప్పుకుంటారు. అంటే వాళ్ళ ఉద్దేశ్యం దేవుడు విగ్రహంలోనే ఉన్నాడని. మరి విగ్రహంలోనే ఉన్నాడా? ఇంకెక్కడా లేడా? ఎందులో లేడు ఆలోచించండి! ఇది అర్థమయితే ఎక్కడ చెప్పుకున్నా ఆయనకి తెలుస్తుంది అన్నది అర్థమవుతుంది.

అందుకే భగవంతుడంటే ఇష్టం ఉన్నవాళ్ళు ఎవ్వరైనా సరే ముందు భగవంతుడు గురించి తెలుసుకునే ప్రయత్నం చేయాలి. భగవంతుడు గురించి తెలుసుకోకుండా వీళ్ళు ఎన్ని రకాల ఆరాధనలు చేసినా ఏమీ ప్రయోజనం లేదు. అసలు భగవంతుడు గురించి అర్థం కాకపోతే వీళ్ళు చేసే పనులన్నీ

చాలా విచిత్రంగా కనిపిస్తూ ఉంటాయి.

అందుకే శంకరాచార్యులవారు చాలా స్పష్టంగా చెప్పారు. పాల యందు వెన్న అంతటా వ్యాపించి ఉంటుంది, అలాగే బ్రహ్మం సర్వ వ్యాపకమై ఉంది. భగవంతుడు అంతటా, అణువణువులో ఉన్నాడు.

భగవంతుడు అంతటా ఉన్నాడు అని చెప్తే! ఉంటే ఎందుకు కనిపించడం లేదు? నేను ఆ కొండ చూశాను నాకు కనపడట్లేదు, ఆ చెట్టు చూశాను నాకు కనపడట్లేదు అని మాట్లాడతారు. మీరు గమనిస్తే పాలలో వెన్న ఉన్నా ఆ పాలను చిలికితేనే వెన్న ఎలా బయటపడుతుందో, మీ శరీరంలో ఉన్నటువంటి ఆ భగవంతుడిని మీరు దర్శించాలంటే, సాక్షాత్కరించుకోవాలి అంటే  పాలను మధించినట్టు, "శ్వాస మీద ధ్యాస" వుంచి తీవ్ర సాధన చేయాలి. అప్పుడు ఆయన మీకు దర్శనం ఇస్తాడు.

అంటే మనం కొంచెం కృషి చేస్తేనే పాలలో నుండి వెన్న లభించినట్టు, ఈ సాధనలో కష్ట పడితేనే భగవంతుడు మీకు లభిస్తాడు. మరి దానికోసమే భీమవరం రమ్మనేది. ఆయన ఎవరిలో లేడు? అందరిలోనూ ఉన్నాడు. అందరిలోకి మీరు వెళ్ళలేరు కానీ మీ లోపలికి మీరు వెళ్ళగలరు. అందరిలో ఉన్న భగవంతుడిని మీరు దర్శించలేరు. మీలోకి వెళ్లి ఆయన్ని దర్శించగల మార్గమే ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

కొయ్యలో అగ్ని ఉంది. కనిపిస్తుందా అంటే? కనిపించదు. మరి ఎప్పుడు కనిపిస్తుంది? దాన్ని కూడా మధిస్తే అగ్ని పుడుతుంది. బ్రాహ్మణులు యజ్ఞాలు, యాగాలు చేసినప్పుడు అలాగే ఈ చెక్కను మధించి నిప్పు పుట్టిస్తారు. అది మధించకుండా ఆ చెక్కలో ఉన్న అగ్ని ఎలా కనిపించదో, పాలను చిలకకపోతే వెన్న ఎలా కనిపించదో, ధ్యానం చేయకపోతే శరీరంలో ఉన్న భగవంతుడిని ఎవ్వరూ దర్శించలేరు.

ఎక్కడున్నాడు అంటారు? నువ్వు ధ్యానం చెయ్యి, చేస్తే నీకు లభిస్తాడు. ఈ సత్యం తెలియని వాళ్ళు చేసే పనులు కొంచెం విచిత్రంగాను, హాస్యాస్పదం గాను ఉంటాయి. ఇది మనం గమనించినట్లయితే బాగా అర్థమవుతుంది.

మీరు చూడండి మైకులు పెట్టి, పెద్ద పెద్ద సౌండ్లు పెట్టి పాటలు

పాడతారు. ఎందుకు అంటే? భగవంతుడి కోసం అంటారు. మరి అంతటా ఉన్న ఆయనకి వినపడదా? అంటే ఎందుకు వినిపించదు.  భగవంతుడి గురించి బాగా అర్థం చేసుకున్న వాళ్ళకి ఇంకా ఏం అర్థమవుతుందంటే? చాలామంది కష్టం వస్తే కోరుకుంటూ ఉంటారు. మాకు ఈ కష్టం వచ్చింది. ఈ కష్టం నుంచి బయట పడేట్టు చెయ్యి అని. కొంచెం ఆలోచించండి! ఈ శరీరమంతా భగవంతుడు వ్యాపించి ఉన్నప్పుడు మీకు వచ్చిన కష్టం గురించి ఆయనకి తెలియదా! మళ్ళీ ప్రత్యేకించి ఎందుకు చెప్పడం! ఆయన తెలుసుకోలేడా! మీరు చెప్పుకుంటున్నారంటే భగవంతుడు గురించి ఇంకా అవగాహన కాలేదు అని అర్థం చేసుకోవచ్చు.

ఏది ఏమైనా భగవంతుడి గురించి ఎంత అవగాహన చేసుకుంటే మనం అంత అదృష్టవంతులం. బ్రహ్మం కంటే ఇంకొకటి ఏదీ లేదు. ఈ విషయం తెలుసుకునే మనమంతా కూడా ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తున్నాం. "శ్వాస మీద ధ్యాస" తప్ప శరీరంలో ఉన్న భగవంతుడిని చేరడం అసాధ్యం, అసంభవం.

ఆ పని చేయడం వల్లే మనం రోజు రోజుకి ఎంతో ఎదుగుతున్నాం. మీ ఎదుగుదలకి కారణం మీలో ఉన్న శ్రద్ధే. మరి మిమ్మల్ని మీరు ఒక్కసారి గమనించుకున్నట్లయితే మీ గతానికి, ప్రస్తుతానికి మీలో ఎంత మార్పు వచ్చిందో, ఎంత ఎదిగారో, ఎంత జ్ఞానం సంపాదించుకుంటున్నారో, ఎంత బుద్ధి వికసింప చేసుకున్నారో మీకే తెలుస్తుంది.

అలాగే ఇంకా మీరు తడబడుతున్నారు,  మాట్లాడలేకపోతున్నారు, ఎదగలేకపోతున్నారు అంటే కారణం మీలో ఉన్న అశ్రద్ధే. దానికి కారణం సాధారణంగా గురువు బోధించేటప్పుడు వింటారు కానీ అది సరిపోదు. విన్నదాన్ని మళ్లీ ఒకటికి పదిసార్లు మననము చేసుకొని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఏమీ చేయకుండా మీ జ్ఞానం పెరగదు, మీరు ఉన్నత స్థితికి చేరుకోలేరు.

నేను ఈ ధ్యాన మార్గంలోకి రాకముందు యోగాసనాలు వేసేవాడిని. అక్కడ గురువుగారు పొద్దున్నే ఒక గంట ఆసనాలు వేయించి పంపేసేవారు.

మళ్ళీ మర్నాడు వెళ్తే మళ్లీ ఆ ఆసనాలు వేయిస్తారు. వాళ్ళు ఏం చెప్పారంటే? ఒక ఆసనంలో మనం ఒక అరగంట స్థిరంగా ఉండగలిగితే మీకు ఆసన సిద్ధి కలిగినట్టు అంటారు.

కానీ అదే రకమైన ఆసనంలో అరగంటా, గంటా కదలకుండా ఉండిపోవాలంటే చాలా కష్టం. ఐదు నిమిషాలు కూడా ఉండలేరు. నేను ఏం చేసేవాడినంటే ఇలా పొద్దున్నే వచ్చి ఆయన చెప్పిన కాసేపు ఆ ఆసనంలో ఉంటే మట్టుకు ఏం సరిపోతుంది అని ఇంటికి వెళ్ళిన తర్వాత ఒక్కొక్క ఆసనంలో ఎంత వీలైతే అంత సేపు ఉండడానికి ప్రయత్నం చేసేవాడిని. అదే ఆసనం అలా ఒక నెల, రెండు నెలలు చేసేసరికి మరి అదే రకమైన ఆసనంలో అరగంట ఏంటి, గంట కూడా కూర్చోగలిగాను.

మరి మిగతా వాళ్ళు కూడా కూర్చుంటున్నారా అంటే? కూర్చోలేక పోయారు. ఆ గురువుగారి దగ్గర నుంచి ఇంటికి వచ్చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి నేను శ్రద్ధగా చేసే అభ్యాసమే దానికి కారణం. అభ్యాసం చేయనివాడు అలాగే తడుముకుంటూ, తడబడుతూ ఉంటాడు. అభ్యాసం చేసినవాడు సాధిస్తాడు. అందుచేతే నేను రెండు మాసాల్లోనే గురువుగా ఎదిగిపోయాను. గురువుగారు ఏం చేసేవారో అన్నీ చేసేవాడ్ని. నేనే అందరికీ నేర్పడం మొదలుపెట్టాను. మరి అందరూ ఎదగలేకపోయారు. నేను ఎందుకు ఎదిగాను? నేను అక్కడితో సరిపెట్టుకోకుండా ఇంటి దగ్గర అభ్యాసం చేశాను.

అందుకే మీకు చెప్తాను మీరు క్లాస్ చెప్పమంటే అవకాశం వచ్చినప్పుడు చెప్పేస్తారు, మళ్లీ రెండు నెలలకో, మూడు నెలలకో అవకాశం వస్తే అప్పుడు చెప్తారు. ఎక్కడ ఎదుగుతారు? ఆలోచించండి. వాళ్ళు బాగా చెప్తున్నారు, వీళ్ళు బాగా చెప్తున్నారు అంటే వాళ్ళ కృషి, వాళ్ళ పట్టుదల, వాళ్ళ శ్రద్ధ, వాళ్ళు చేసే పని మనకి ఎక్కడ కనిపిస్తాయి?

ఇంకా కొంతమందికి గత జన్మల సంస్కారం కూడా ఉంటుంది. అది కూడా వాళ్ళకి తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు ఇస్తూ ఉంటుంది. అందుచేత తప్పనిసరిగా ఈ విషయం అర్థం చేసుకుని కొంచెం కష్టపడండి. ఇంత గొప్ప మార్గంలోకి వచ్చి అశ్రద్ధ చేయకండి. మీరు మీ బుద్ధి వికసింప చేసుకుంటే మీరు చేసేది గొప్పదా? కాదా? అన్నది మీకు అర్థమవుతుంది.

**::6::**

**"సమస్తమైన బ్రహ్మాది దేవతలందరూ కూడా ఆ అఖండానంద స్వరూపమైన బ్రహ్మరసంలో స్వల్పమైన ఆనంద రసాన్ని వారి వారి భేదాలను అనుసరించి ఆనందించిన వారు అవుతున్నారు" అన్నారు.**

అఖండానంద అంటే అంతు లేని ఆనంద స్వరూపం. అది వర్ణించ డానికి కూడా వీలులేదు. ఇక్కడ బ్రహ్మాన్ని ఆనంద స్వరూపంగా వివరించారు. ఆయన స్వరూపమే ఆనందం.. అది అనంతమైన ఆనందం అంతా, ఇంతా అని చెప్పి వివరించడానికి కూడా వీలు లేదు.

మరి బ్రహ్మాది దేవతలు అంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులే కాదు ఇంకా ఇంద్రుడు, వరుణుడు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, వారే కాదు ఋషులు, మహర్షులు, యోగులు, సిద్ధులు, అవధూతలు, మనలాంటి సాధకులు కూడా చేస్తున్నటువంటి సాధన ద్వారా ఆనందమే పొందుతున్నారు అంటున్నారు.

ఎవరు చేసిన సాధనను బట్టి, ఎవరి స్థాయిని బట్టి వాళ్ళు ఆ ఆనందాన్ని అనుభవిస్తున్నారు. ఆ ఆనందాన్ని ఎంతైనా తీసుకోవచ్చు. కానీ, వారి వారి స్థాయిని బట్టి, వారి వారి సాధనను బట్టి ఎంత తీసుకుంటే అంతే తీసుకుంటున్నారు. అదేమి తరిగిపోదు, కరిగిపోదు అలా వస్తూనే ఉంటుంది ఆనందం.

ఇప్పుడు చూడండి మనం ఈ ధ్యానం చేస్తున్నాం. ధ్యానం చేసేటప్పుడు ముందు కళ్ళు మూస్తున్నాం, కళ్ళు మూయగానే ఆలోచనలు వస్తున్నాయి, ఆలోచన రాగానే కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" ఉంచుతున్నాం. ఇలా చేయగా చేయగా ఆలోచనలు ఆగిపోతాయి. ఎప్పుడైతే ఆలోచనలు ఆగిపోతాయో ఇంక అక్కడ ఉండేది ఏమిటి అంటే? ఆత్మ అంటే బ్రహ్మం. బ్రహ్మము అంటే ఎవరు అంటే? ఆనందమే ఆయన స్వరూపం. అంటే ఆ స్థితిలో మీరు ఆ ఆనంద స్వరూపంతో ఉన్నారు, ఆ ఆనందంలో ఉన్నారు, ఆనందాన్ని గ్రోలుతున్నారు అంటే అనుభవిస్తున్నారు.

అదే స్థితిలో ఐదు గంటలు కూర్చున్న వాళ్ళు ఐదు గంటల ఆనందాన్ని

అనుభవిస్తారు. మూడు గంటలు కూర్చున్న వాళ్ళు మూడు గంటల ఆనందాన్ని అనుభవిస్తారు. రెండు గంటలు కూర్చున్న వాళ్ళు రెండు గంటల ఆనందాన్ని అనుభవిస్తారు.

అంత ఆనందాన్ని అనుభవించామా? లేదా? అన్నది ఎలా తెలుస్తుందంటే! ఆ ఆలోచనలు లేని, మనసు పని చేయని స్థితిలో మీరు కూర్చున్నప్పుడు, ఆ ఆనందాన్ని అనుభవించేటప్పుడు మీకు సమయం తెలియదు. ఐదు గంటలు కూర్చున్నా, ఐదు నిమిషాల్లాగే ఉంటుంది. అసలు కూర్చున్నట్టే ఉండదు. ఎందుకు ఉండదు అంటే? ఆనందాన్ని అనుభవిస్తూ ఉండడం వల్ల.

అదే అవధూతలు అయితే రోజులు తరబడి, నెలలు తరబడి ఉండిపోతారు. బాలయోగుల లాంటి వాళ్ళు అయితే ఎన్ని సంవత్సరాలైనా అలా ఉండిపోతున్నారు. అలాగే భీమవరం మూడు రోజుల క్లాస్ కి వచ్చినప్పుడు ఉదయం మూడు గంటలు కూర్చునే వాళ్ళు ఉన్నారు, నాలుగు గంటలు కూర్చునేవాళ్ళు ఉన్నారు, ఐదు గంటలు కూర్చునే వాళ్ళు కూడా ఉన్నారు. ఎవరి స్థాయిని బట్టి వాళ్ళు కూర్చుంటున్నారు.

ఎంతసేపు ఆ స్థితిలో కూర్చుంటారో అంత ఆనందాన్ని వాళ్ళు పొందుతున్నట్టే లెక్క. పరమశివుడు అలా ఉండిపోయి ఆనందాన్ని అనుభవిస్తున్నాడాయన. ఆ రుచి తెలిసినవాడు దాన్ని వదలలేడు.

అందుకే మీరు చూడండి రమణ మహర్షి లాంటి వాళ్ళు ఆ స్థితిలో ఆనందాన్ని అనుభవిస్తూ.. అంతకుముందు ప్రపంచంలో అంత ఆనందం దేని వల్లా పొందక పోవడం వల్ల లేవలేకపోయాడు. కొన్ని సంవత్సరాలు అలా ఉండిపోయాడు. అలాంటి స్థితిని "సమాధి స్థితి" అంటారు. ఆయనకి ఏమైందో అని చెప్పి చాలా గట్టి ప్రయత్నం చేసి ఆయనని మామూలు స్థితికి తీసుకొచ్చారు.

అంటే బ్రహ్మతో ఉన్నప్పుడు అంత ఆనందాన్ని పొందుతాము. అటువంటి ఆ బ్రహ్మరసంలో ఎవరికి వారు, వారి వారి సాధనా స్థాయిని బట్టి ఏదో కొద్దిగా ఆనంద రసాన్ని అనుభవిస్తున్నారు.

ఇక్కడ మనం ఏమనుకుంటామంటే? రెండు గంటలు కూర్చోవాలి,

మూడు గంటలు కూర్చోవాలి అని కొంత సమయం నిర్ణయించుకుంటాం. మీరు ఎప్పుడైతే అలా కొంత సమయం నిర్ణయించుకుంటారో అంతసేపే కూర్చోగలుగుతారు. అంతకుమించి కూర్చోలేరు, లేచిపోతారు.

ఎందుకంటే "యద్భావం తద్భవతి" అన్నట్టు అంతసేపు కూర్చోవాలని మీరు భావించబట్టే అక్కడితోటి ఆగిపోతుంది. భావించకపోతే ఇంకా అలా ఆనందాన్ని అనుభవిస్తూనే ఉంటారు. వాళ్ళకి సంవత్సరాలు నిమిషాల్లా గడిచిపోతాయి. అంత గొప్పది ఆ ఆనందం.

ప్రపంచంలో ఉన్న అన్ని రకాల సుఖాల్లో ఆనందం ఉందనుకుంటూ సుఖాలు అనుభవించడానికి, సుఖాలు పొందడానికే ప్రయత్నిస్తున్నారు కానీ, ఆ బ్రహ్మాన్ని కనుక మనం ఆశ్రయించినట్లయితే పొందే ఆనందం వర్ణనాతీతం అన్న సంగతి తెలియట్లేదు.

మన సాధకులు కూడా ఎవరి స్థాయిలో వాళ్ళు ఆనందాన్ని అనుభవిస్తున్నారు. ఇక్కడ కూర్చోవడం లెక్క కాదు, కూర్చున్న సమయంలో ఆ ఆనందాన్ని ఎంత అనుభవిస్తున్నాము అన్నదే ముఖ్యం.

ఇప్పుడు ఆంజనేయ స్వామి తీసుకున్నా, ఎవరిని తీసుకున్నా ఇంక లేవరు. దాని అనుభూతి పొందాలి. ఎవరైనా సరే అలా కూర్చోగా కూర్చోగా కొన్నాళ్ళకి ఆ ఆనందాన్ని అనుభవిస్తారు. అటువంటి ఆనందం ప్రాపంచికంగా మీకు ఎక్కడా లభించదు. సంసారంలో, సంపదల్లో, భోగాల్లో, దేంట్లోనూ లభించదు. ఎందులోనైనా మీకు లభించినా అది తాత్కాలికమే.

అందుకే మనం దీన్ని గాఢ నిద్రతో పోలుస్తాం. గాఢ నిద్రా స్థితిలో కూడా బ్రహ్మం తోటే ఉంటాం. అక్కడ కూడా మనసు ఉండదు. అక్కడ ఎరుక ఉండదు, ఇక్కడ ఎరుక ఉంటుంది అదే తేడా. అక్కడ ఆనందం అప్రయత్నంగా వస్తుంది, ఇక్కడ ప్రయత్న పూర్వకంగా సంపాదించుకోవాలి.

ఆనందమే ఆయన స్వరూపం కనుకే అంత గొప్ప బ్రహ్మాన్ని మనం ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా ఆశ్రయించడం వల్ల ఆ ఆనందాన్ని పొందుతున్నాం. చూడండి సుఖం వేరు, సంతోషం వేరు. సుఖ, సంతోషాలు శరీరానికి, మనసుకు సంబంధించినవి, అవి తాత్కాలికం. కానీ, ఆనందం అన్నది ఆత్మకు సంబంధించింది అది శాశ్వతం. ఆ ఆనందాన్ని పొందడం

కోసమే అంతా ప్రయత్నిస్తున్నారు.

మనం రోజు పరబ్రహ్మతో ఉండాలని ప్రయత్నిస్తున్నాం. పరబ్రహ్మ ఎవరో కాదు. పత్రి గారు చెప్పారు కదా ఆత్మే పరబ్రహ్మం అని. ఆత్మతోనే మనం రోజూ గంటలు గంటలు ఉంటున్నాం. కళ్ళు మూసుకున్నప్పుడు మనసులో ఆలోచనలు వస్తే కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" ఉంచుతున్నాము. "శ్వాస మీద ధ్యాస" ద్వారా ఆలోచనల యొక్క ప్రభావం తగ్గుతుంది. ఇంక అక్కడ ఉన్నది ఆత్మే. మరి ఆ పరబ్రహ్మంతో మనం ఉండగా ఉండగా మనమే పరబ్రహ్మం అవుతాం.

ఎందుకు ఇంత కష్టపడి చేయడం అంటే? ఆ స్థితికి ఎదగడానికే. మానవ లక్షణాలలో ఉన్న మనము ఆ అవలక్షణాలు అన్నీ తొలగించుకుంటూ మెల్లిగా మనలో దైవ లక్షణాలు పెంపొందించుకోవాలి. అదే ఈ ధ్యానం చేయడంలోని ఉద్దేశ్యం. ఒక్కసారే మార్పు రాదు, మానవుడు ఒక్కసారే దేవుడు అయిపోడు, నిదానంగా నిదానంగా మార్పు వస్తుంది.

మనం చూస్తున్నాం కదా భ్రమరకీటక న్యాయం అని. ఒక కీటకాన్ని తీసుకొచ్చి భ్రమరం గూట్లో పెట్టి దాని గూడు ముందే ఝుంకారం చేస్తూ ఉంటుంది. అది వినగా వినగా కొన్నాళ్లకి ఆ కీటకం కూడా భ్రమరంగా మారిపోతుంది. కీటకం భ్రమరం అవ్వగా లేనిది, మానవుడు మాధవుడిగా ఎందుకు అవ్వడు?

రమణ మహర్షి రమణ భగవానుడిగా, బుద్ధుడు బుద్ధ భగవానుడిగా, హనుమంతుడు ఆంజనేయ స్వామిగా, ఫకీర్ గా ఉన్నటువంటి షిరిడి బాబా దైవంగా మారారుగా! ఎవరైనా అవుతారు. 13 సంవత్సరాలు నేను నా గురువుతో ఉన్నాను అన్నాడు, అంటే ఆ పరబ్రహ్మతో వున్నాను అన్నాడు షిరిడి బాబా. మనమెందుకవ్వము? అయ్యి తీరుతాము.

ఈ ప్రయత్నంలో మనకి తెలియకుండానే మనలో ఎన్నో మార్పులు వస్తాయి. ముందు మనసు నిశ్చలమవుతుంది, తర్వాత శుద్ధి అవుతుంది, మెల్లిగా గుణం మారుతూ ఉంటుంది, బుద్ధి వికసిస్తూ ఉంటుంది, వివేకం కలుగుతుంది, అలా జ్ఞానం కూడా పెరుగుతూ ఉంటుంది. మేధస్సు పెరుగుతుంది, మీ ప్రవర్తనలో కూడా తెలియని మార్పులు వస్తాయి.

అలా ఎన్నో మారుతూ చివరికి ఆ పరబ్రహ్మస్థితికి చేరుకుంటాము.

ఇది సహజం. మూడు మాసాలు మీరు ఎవరితో సాంగత్యం చేస్తే వారైపోతారు. మూడు మాసాలు ఒక తాగుబోతువాడి తోటి మీరు సాంగత్యం చేస్తే మీరూ తాగుబోతు అయిపోతారు. మనకి చిన్న కథ కూడా చెప్తూ ఉంటారు.

ఒక ఊరిలో తండ్రి కొడుకు ఉండేవారట. కొడుకు పనీ, పాటా మానేసి తాగుతూ ఉంటే తండ్రి తిడుతూ ఉండేవాడు. ఎంత తిట్టినా, ఏం చేసినా వాడి బుద్ధి మార్చుకోలేదు. ఇంక చిరాకు వచ్చి ఒకరోజు కొడుకుని చాలా గట్టిగా తిట్టాడు. నీ బుద్ధి మార్చుకుంటావా? లేకపోతే నన్ను చచ్చిపోమంటావా? అని. అప్పుడు కొడుకు నువ్వు చెప్పినట్టే మానేస్తాను కానీ ఒక షరతు అన్నాడు.

తండ్రి ఏంటో చెప్పు? అన్నాడు. ఏమీ లేదు ఇక్కడి నుంచి రెండు మాసాలు నాతోపాటు నువ్వు కూడా రోజూ తాగుతూ ఉండాలి. అప్పుడు రెండు మాసాలు అయ్యాక నేను మానేస్తాను అన్నాడు. కొడుకుతో ఏదో ఒక రకంగా మానిపించాలని, సరే అని అంగీకరించాడు తండ్రి.

అప్పటినుంచి ఇద్దరూ కలిసి తాగడం మొదలుపెట్టారు. మెల్లిగా రెండు నెలలు అయిపోయింది. రెండు నెలలు అయిపోయిన తర్వాత తండ్రికి మాట ఇచ్చిన ప్రకారం ఇంక ఈ రోజు నుంచి నేను మందు ముట్టుకోను అన్నాడు కొడుకు. అప్పుడు తండ్రి నువ్వు మానితే మానేయ్యి నేను మట్టుకు మానను అన్నాడు.

దానిని బట్టి అర్థం చేసుకోండి కొడుకు మానేశాడు, తండ్రికి అలవాటై పోయింది అంటే ఏది అలవాటు చేసుకుంటే అది అయిపోతారు. అలాగే అన్నిటికంటే గొప్పవాడైనటువంటి పరబ్రహ్మతో మనం ఉన్నప్పుడు మనము పరబ్రహ్మలవుతాం. ఆయనతో ఉండడం కోసమే ఆయన లక్షణాలు ఇప్పుడు తెలుసుకుంటున్నాం.

ఇంక ఇంతకన్నా తెలుసుకోవాల్సింది కానీ చేయవలసింది కూడా ఏదీ లేదు. ఏ జన్మలోనో చేసుకున్న పుణ్యము పత్రిగారి మార్గంలోకి వచ్చి మరి ఈ సాధన మీరు చేయగలుగుతున్నారు. ఇదంత తేలిక కాదు ఎంతో అర్హత ఉండాలి, ఆ అర్హత మీరు సంపాదించుకున్నారు.

అందుచేత శంకరాచార్యుల వారు చెప్పిన ఆ పరబ్రహ్మ యొక్క లక్షణాల గురించి మరికొన్ని విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

::7::

**:“వేరు చేసే విధానం చేత ఇది కాదు, ఇది కాదు అని అసత్ వస్తువుల్ని (అంటే అసత్యమైన వస్తువుల్ని) వేరు చేసిన తర్వాత ఏదైతే వేదాంత శాస్త్రం చేత సూచింపబడిందో అదే బ్రహ్మం. అంతేకాదు ఏదైతే ద్వయం కానిదో, నిరంతరము ఆనంద స్వరూపం అయినదో, ఏకమైనదో అది బ్రహ్మమని తెలుసుకోవాలి”.**

“వేరు చేసే విధానం చేత” అన్నారాయన అంటే దేన్ని వేరు చేయాలి? నిత్యమైనది ఏదో అనిత్యమైనది ఏదో వేరు చేయగలగాలి. సృష్టిలో నిత్యమైనది ఉంది, అనిత్యమైనవి ఉన్నాయి. మానవులకి ఏది నిత్యమైందో, ఏది అనిత్యమైందో తెలియకపోవడం వల్ల అనిత్యమైన వాటినే ఆశ్రయించి చివరకు భంగపడుతున్నారు, జీవితాన్ని వృధా చేసుకుంటున్నారు.

దాన్నీ, దీన్ని వేరు చేసే ఆ జ్ఞానం లేదు. అందుకే చివరికి భంగపడతారు. అందుకే నిత్య అనిత్య వస్తు వివేకం ఉండాలి అని సాధనా చతుష్టయంలో శంకరాచార్యులు వారు చెప్పారు. మరి ఏది నిత్యమైనది అంటే? ఏది శాశ్వతమైనదో, ఎల్లప్పుడూ ఉంటుందో, మార్పు చెందదో, కాలం మారినా యుగాలు మారినా మారదో అదే నిత్యమైనది. ఏది అనిత్యమైనది అంటే? ఏది శాశ్వతంగా ఉండదో, మార్పు చెందుతూ ఉంటుందో, ఎల్లప్పుడూ ఉండదో, కాలం మారుతూ ఉంటే మారిపోతూ ఉంటుందో అది అనిత్యమైనది.

ఇది తెలియక మానవులు అనిత్యమైనవే నిత్యం అనుకుంటూ ఉండనివే ఉండేవి అనుకుంటూ వాటి వెనకే పరిగెడుతున్నారు, వాటి కోసమే ఆరాటపడుతున్నారు, వాటిని సంపాదించడానికే ప్రయత్నిస్తున్నారు, అవి సంపాదించుకుని మురిసిపోతున్నారు.

అందుచేత ఈ బ్రహ్మాన్ని, బ్రహ్మం కానిదాన్ని వేరు చేసే విధానం చేత తెలుసుకోగలగాలి. దానికి మార్గం కూడా ఆయన చెప్పారు. ఇది కాదు, ఇది కాదు అని అసత్య వస్తువుల్ని అంటే శాశ్వతం కాని వస్తువుల్ని ఒక్కొక్క దాన్నీ మనం వేరు చేస్తే ఏదైతే ఉంటుందో అదే బ్రహ్మం అన్నారు.

ఒక్కసారి ఆలోచించండి మీ శరీరాన్ని తీసుకుంటే అది శాశ్వతమా?

అంటే కాదని మనమే చెప్తాం. ఎందుచేతంటే మన తల్లిదండ్రులే కాదు, తాతలు, ముత్తాతలే కాదు, ఎంతోమంది భూమ్మీదకి వచ్చారు మళ్లీ నిష్క్రమించారు. మనమైనా సరే కొన్నాళ్లే ఉంటాం, తర్వాత నిష్క్రమిస్తాం.

అంతెందుకు మనం జన్మించినప్పుడు చంటి పిల్లల్లా ఉండేవాళ్ళం కానీ కాలం గడిచే కొద్దీ ఆ శరీరం మారుతూనే ఉంది. ముందు బాల్య దశ వస్తుంది, తర్వాత యవ్వనం వస్తుంది, తర్వాత కౌమార దశ వస్తుంది, తర్వాత వార్ధక్య దశ వస్తుంది, చివరికి ఆ శరీరం అదృశ్యం అయిపోతుంది. అంటే ఈ శరీరం అన్నది శాశ్వతమైనది కాదు. అందుచేత ఈ శాశ్వతం కానీ ఈ శరీరం బ్రహ్మం కాదు అన్నది అర్థమవుతుంది.

మరి శరీరం కాకుండా ఇంకేమున్నాయి అంటే మనసు ఉంది, బుద్ధి ఉంది. మీరు గమనించండి ఆత్మ నిష్క్రమించినటువంటి వారికి మనసు పనిచేస్తుందా? అంటే మనసు పనిచేయదు. ఆత్మ ఉన్నప్పుడే మనసు పనిచేస్తుంది. ఆత్మ లేకపోతే మనసు పనిచేయదు. అందుచేత మనసు కూడా బ్రహ్మం కాదు. అలాగే బుద్ధి కూడా. ఆత్మ ఉంటే అన్నీ ఆలోచించగలరు, అన్నీ నిర్ణయం తీసుకోగలరు. ఆత్మ తప్పుకుంటే అంటే మనం నిష్క్రమిస్తే ఏది పని చేయదు. అంటే బుద్ధి కూడా బ్రహ్మం కాదు అని తెలుసుకోవాలి.

శంకరాచార్యుల వారు బోధించిన నిర్వాణ షట్కం ఒక్కసారి చదివితే మీకు ఇదంతా బాగా అర్థమవుతుంది. చాలా క్లుప్తంగా నిర్వాణ షట్కంలో ఆరు శ్లోకాల్లో ఇవన్నీ ఇవ్వడం జరిగింది. ఇది నేను కాదు, ఇది నేను కాదు, ఇది నేను కాదు ఆ శివుడనే, ఆ బ్రహ్మాన్నే నేను అని అందులో ఆయన వివరించడం జరిగింది.

అందుచేత అది బాగా చదివి అర్థం చేసుకుంటే బ్రహ్మం యొక్క గొప్పతనం మనకు తెలుస్తుంది. ఈ నిర్వాణ షట్కం ఎందుకు అర్థం చేసుకోవాలి? అంటే ఆ స్థితికి వచ్చినవాడే ఏమీ నేను కాదు, ఏమీ నాకు సంబంధం లేదు, అని తెలుసుకున్నవాడే బ్రహ్మం అవుతాడు.

మీరు ఆ స్థితికి వచ్చారు అంటే మోక్షం పొందినట్టే. ఆ నిర్వాణ షట్కంలో ఏవైతే ఉదహరింపబడ్డాయో వాటిలో ఏది నేను అనుకున్నా కూడా,

నేను అన్నట్టుగా మీరు జీవించినా కూడా మీరు ఇంకా నిర్వాణ స్థితి పొందలేదనే లెక్క. బ్రహ్మాన్ని తెలుసుకోలేదనే లెక్క. అందులో బోధించినవన్నీ అసత్యమైనవే. అవన్నీ ఒక్కొక్కటీ తీసేస్తే చివరికి ఉండేది బ్రహ్మమే(ఆత్మే).

అలాగే దేన్నైతే ఈ వేదాంత శాస్త్రం అంటే ఉపనిషత్తులు సూచించాయో అంటే బోధించాయో అదే బ్రహ్మం.

ఇంకా ఏం చెప్పారంటే "ద్వయం కానిది" అన్నారు. అంటే రెండుగా లేనిది. గట్టిగా మాట్లాడితే ఈ సృష్టిలో బ్రహ్మం కంటే వేరుగా రెండోది లేదు. ఎన్నో ఉన్నాయి అనుకుంటున్నాం, ఏదీ లేదు అన్నది తెలుసుకోవాలి.

ఇది తెలుసుకుంటే ఉండని వాటికి ప్రాముఖ్యం ఇవ్వరు, ఉండని వాటి గురించి ఆలోచించరు, ఉండే బ్రహ్మం గురించే ఆలోచిస్తారు, నిరంతరము ఆనంద స్థితిలో ఉంటారు. కారణం ఏమిటంటే? బ్రహ్మం యొక్క స్వరూపమే ఆనందం. నిత్యము ఆనందం, అంతులేని ఆనందం, అనిర్వచనీయమైన ఆనందం. మనం ఆ స్థితి ధ్యాన స్థితిలో పొందగలుగుతున్నారు.

మీరు చూడండి ధ్యానం చేసేటప్పుడు ముందు కళ్ళు మూసు కుంటున్నాం. అక్కడ శారీరక స్పృహ ఉండదు. కళ్ళు మూసుకోగానే ఆలోచనలు వస్తాయి. ఇక్కడ ఆలోచించేది మనసు అంటే మనసు తోటి ఉంటాం. ఆ మనసులో ఆలోచనలు వచ్చినప్పుడు అవి కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" పెడతాం. అలా పెట్టగా పెట్టగా మెల్లి మెల్లిగా ఆలోచనలన్నీ ఆగిపోతాయి. ఎప్పుడైతే ఆలోచనలు ఆగిపోయినియ్యో ఇంక అక్కడ మనసు కూడా ఉండదు, అంటే ఉండేది ఆత్మ అంటే బ్రహ్మం.

మీరు గమనిస్తే ఆ స్థితిలో మీరు ఉన్నప్పుడు మీకు గంటలు నిమిషాల్లా గడిచిపోతాయి. ఆ స్థితికి రాకపోతే నిమిషాలు గంటల్లా గడుస్తాయి. అందుకే మీరు చూడండి ఆ స్థితిలో మూడు గంటలు కూర్చున్నా, నాలుగు గంటల కూర్చున్నా, ఐదు గంటలు కూర్చున్నా ఐదు నిమిషాలు కూర్చునట్టుగా వుంటుంది.

మరి మన భీమవరం క్లాసులో ఎంతో మంది వస్తున్నారు. అక్కడ ఉండే క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో ధ్యానం చేయడం వల్ల, ఆ స్థితికి

చేరుకోవడం వల్ల ఎన్ని గంటలు కూర్చోబెట్టినా వాళ్ళకి కూర్చున్నట్టే ఉండదు. కారణం ఏంటంటే? అక్కడ ఇంకో దృష్టి లేదు. మనసు ఇంకొక దాని మీదకి పోదు. సబ్జెక్ట్ వింటారు, ధ్యానం చేస్తారు, ఆహారం తీసుకుంటారు ఇంకొక దాని మీదకి దృష్టి వెళ్ళే అవకాశమే లేదు.

ఆ రకంగా అక్కడ ఉండడం వల్ల మూడు రోజులు అయినట్టుగా కూడా తెలీదు. చాలామంది అనుకుంటారు అక్కడ మూడు రోజులు ఏం వింటారు? ఏం కూర్చుంటారు? అని. కానీ భీమవరంలో కూర్చున్న వాళ్ళకి తెలుస్తుంది. కొత్తవాళ్ళు ఎవరైనా వస్తే మొట్టమొదటి రోజు కొంచెం ఇబ్బంది పడొచ్చు కానీ రెండవ రోజు నుంచి ఎవ్వరూ లెక్క చేయరు.

మరి అలా ఉండడానికి కారణం ఏమిటంటే ఈ అనిత్యమైన, అశాశ్వతమైన దేహం తో ఉండరు, మనసుతో కూడా ఉండరు, బ్రహ్మంతోటే ఉంటారు, ఆనందంలో ఉంటారు. అందుకే ఇప్పటికీ ఎంతో మంది సంవత్సరాల తరబడి మానకుండా భీమవరం వస్తున్నారు. ఎందుకు వస్తున్నారు? ఆ ఆనందం పొందడానికి. జీవితంలో అటువంటి ఆనందం ఎప్పుడూ పొంది ఉండరు కాబట్టి, అక్కడ చేసే ఈ ధ్యానంలో ఆనందం పొందుతున్నారు కాబట్టి ఎన్నో వందల మంది మానకుండా వస్తున్నారు. అందుచేత ఆ బ్రహ్మం అంత ఆనంద స్వరూపం అని తెలుసుకోవాలి.

అంతేకాదు "ఏకమైనదో" అన్నారు. అంటే రెండుగా ఉండవు, ఒకటే. బ్రహ్మం కాకుండా ఇంకో వస్తువు చూపించలేం. శాశ్వతమైనది ఇంకొకటి చూపించలేం, అసాధ్యం! అసలు ఉంటే కదా?

అందుచేత మనందరం కూడా చాలా అదృష్టవంతులం. ఆ బ్రహ్మాన్ని ఆశ్రయిస్తున్నాం, బ్రహ్మాన్ని తెలుసుకోడానికి, ఆ బ్రహ్మ స్థితిలో ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది అందరికీ సాధ్యం కాదు, మనకు సాధ్యమైంది అంటే ఎంతో అదృష్టవంతులం. ఒక రకంగా చెప్పాలి అంటే పూర్వజన్మ సుకృతం ఉండాల్సిందే.

లోకంలో కోట్ల మంది ఉండొచ్చు కానీ బ్రహ్మం మీద ఆసక్తి చూపించేవాళ్ళు అంటే ఆత్మ మీద, ఆత్మజ్ఞానం మీద ఆసక్తి చూపించేవాళ్ళు

చాలా కొద్దిమంది ఉంటారు. 350, 360 జన్మలు దాటి ఉన్నవాళ్లే ఆసక్తి చూపించగలరు, ఆ కొద్దిమందిలో ఉన్నవాళ్ళమే మనమంతా.

మరి అంత గొప్ప బ్రహ్మం గురించి ప్రతి విషయాన్ని కూడా శంకరాచార్యుల వారు ఎంతో విపులంగా వివరించారు. ఆయన తెలుసు కున్నాడు, అదే మనకు బోధించాడు. మనము తెలుసుకోవాలి, ఆయన లాగే సాధించాలి, మనమూ గొప్పవాళ్ళం కావాలి. బ్రహ్మంతో ఉంటే చివరికి వాడు కూడా బ్రహ్మమే అయిపోతాడు. అటువంటి వాళ్ళని లోకంలో దేవుళ్ళు అని పిలుస్తారు. అలాంటి వాళ్ళకి గుళ్ళు కడతారు, ఆరాధనలు చేస్తారు ఎన్నో చేస్తూ ఉంటారు.

అంటే ఇక్కడ సృష్టిలో అసత్యము, సత్యము రెండూ కలిసి ఉన్నాయి. వాస్తవము, అవాస్తవము రెండూ కలిసి ఉంటాయి. రాక్షసులు, దేవతలు కలిసే ఉంటారు. అన్నీ కలిసి ఉన్నదే ఈ సృష్టి, ఈ ప్రపంచం.


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

::8::

**"దేనిని చూస్తే ఇతరమైన దానిని చూడవలసిన అవసరం లేదో, దేనిని పొందితే తిరిగి జన్మించవలసిన అవసరం లేదో, దేనిని తెలుసుకుంటే ఇతరమైన దానిని తెలుసుకోవలసిన అవసరం లేదో అదే బ్రహ్మం అని తెలుసుకోవాలి".**

చూడండి ఈ సృష్టిలో ఎన్నో రకాల వింతలు, విశేషాలు ఉన్నాయి. యూట్యూబ్‌లో చూస్తే సముద్రంలో ఉన్నవి, కొండలలో ఉన్నవి, మంచు పర్వతాలలో ఉన్నవి, సుందరమైన దృశ్యాలు చూపిస్తూ ఉంటారు. ప్రత్యేకించి వెళ్లి రకరకాల నగరాలు అన్నీ చూపిస్తూ ఉంటారు.

అందుకే మన వాళ్ళు కూడా చూడండి ఎక్కడెక్కడికో ఈ టూర్లు తీసుకెళ్తే వెళ్లి చూసి వస్తూ ఉంటారు. ఇలా చూస్తూ ఉంటే ఎన్ని ఉంటాయి ప్రపంచంలో! ఎన్ని చూడాలి! అలా జన్మజన్మల నుంచి చూస్తూనే వున్నారు. కానీ ఇంకా చూడాలని అనిపిస్తూనే ఉంటుంది.

కానీ శంకరాచార్యుల వారు ఏం చెప్పారంటే? దేనిని చూస్తే ఇతరమైన దానిని చూడవలసిన అవసరం లేదో అదే చూడాలన్నారు. కారణం అదే పరబ్రహ్మ. ఆ పరబ్రహ్మను చూడడానికి ప్రయత్నం చేయాలి. ఇంక ఈ ప్రపంచమంతా తిరగక్కర్లేదు, దేశ దేశాలూ తిరగక్కర్లేదు, ఖండ ఖండాలూ తిరగక్కర్లేదు. ఈ మూలకెళ్ళి, ఆ మూలకెళ్ళి ఏమీ చూడక్కర్లేదు, సమస్తమూ ఆయనలోనే ఉన్నాయి.

ఆయన్ని చూస్తే అన్నీ చూసినట్టే. అందుకే మా మేడం అమెరికా రమ్మంటే మీకు కావాలంటే వెళ్ళండి నేను వెళ్ళను అంటుంది. న్యాయంగా ఎవరైనా అమెరికా వెళ్తావా అంటే అన్నీ చూడొచ్చని వెళ్తానంటారు. ఏముందండి అక్కడ! ఇన్ని తిప్పలు పడే బదులు శరీరంలో ఉన్న ఆ పరబ్రహ్మను చూడండి, మీరు సమస్తమూ చూసినవారు అవుతారు.

ఎక్కడెక్కడివో చూడడానికి వేలు, లక్షలు ఖర్చు పెడుతున్నారు, ఎంతో శ్రమ పడుతున్నారు. ఆ కొండెక్కితే అది చూడొచ్చు, ఈ కొండెక్కితే ఇది చూడొచ్చు అని ఆరాటపడుతున్నారు. మీ శరీరంలోకి వెళ్ళండి. అన్నీ చూడొచ్చు.

శ్రీకృష్ణ భగవానుడు విశ్వరూపం చూపించినప్పుడు అర్జునుడు చూడ లేకపోతే దివ్య నేత్రం ఇచ్చాడు. దివ్య నేత్రంతో ఆయన యొక్క విశ్వరూపాన్ని, సమస్త విశ్వాన్ని, కోటానుకోట్ల లోకాల్ని, వాటిలో ఉన్న వింతలు, విశేషాల్ని సమస్తమూ చూసాడాయన.

ఇంతటి నీ గొప్ప రూపాన్ని చూశాక ఇంకేముంది చూడడానికి! అన్నీ అందులోనే ఉన్నాయి. ఇంకేం అక్కర్లేదు అన్నాడాయన. నువ్వు రాకెట్ వేసుకుని వెళ్తే ఏదో కొన్ని లోకాలు చూస్తావు? అదే నీ శరీరంలోకి వెళ్ళు కోటానుకోట్ల లోకాలు చూస్తావు. బయట అన్నీ తిరగాలని చూస్తున్నావు కానీ లోపలికి మట్టుకు వెళ్ళవు.

అలాగే దేనిని పొందితే తిరిగి జన్మించవలసిన అవసరం లేదో దాన్ని పొందాలి అన్నారు. ఎవరైనా దేనికోసం ప్రయత్నం చేయాలి? జన్మ లేకుండా ఉండే ప్రయత్నం చేయాలి. మరి జన్మ లేకుండా ఉండాలి అంటే ఏది పొందాలో తెలుసుకోవాలి. ఆ పరబ్రహ్మను పొందితే ఇక నువ్వు పొందవలసినది లేదు. మరి ఒక రమణ మహర్షి, షిరిడి బాబా, సత్య సాయిబాబా, పత్రి గారు, యోగులు, బాలయోగులు, ఋషులు, అవధూతలు ఇవన్నీ తెలుసుకున్నారు. ఆ శరీరంలో ఉన్న ఆ పరబ్రహ్మను పొందే ప్రయత్నం వీళ్లంతా చేశారు.

అందుకే ఎంతోమంది వచ్చి రమణ మహర్షికి వేలు, లక్షలు ఇస్తామన్నా, ఎన్నో సౌకర్యాలు కలగజేస్తామన్నా ఆయన అంగీకరించలేదు. ఆ గోచితో ఏంటండీ! అడిగితే సూట్లు, బూట్లు పట్టుకొస్తాం అన్నా.. నేనేం చేసుకోను నాయనా అవన్నీ నేను పొందవలసింది పొందాను. నాకు ఈ అలంకారాలు, ఈ డబ్బు, హోదాలు అక్కర్లేదు అన్నాడు. ఏది ఉంటే అది తిన్నాడు, ఎక్కడుంటే అక్కడ పడుకున్నాడు, ఎవరేమనుకున్నా ఆయన పట్టించుకోలేదు, ఆ ఒక్క గోచి తోటే ఆయన జీవించి చూపించాడు. ఆ పరబ్రహ్మను పొందాడు. ఇంక జన్మే లేకుండా చేసుకున్నాడు.

షిరిడి బాబా అనుగ్రహం పొందితే కోట్లు సంపాదించొచ్చు అని ఆయన లేకపోయినా విగ్రహం పెట్టి, హారతులు ఇచ్చి, ధుని వేసి, ఎన్నో

కోరికలు కోరుతున్నారు. మరి ఆయన కొద్దిపాటి అనుగ్రహం ఇస్తేనే వీళ్ళు కోట్లు తెచ్చుకోవచ్చు, భోగాల అనుభవించొచ్చు అనుకుంటే మరి ఆయన ఎందుకు అనుభవించలేదు. ఆయన పొందవలసింది పొందాడు. ఇంకేం కావాలండి! ఆ పరబ్రహ్మాను పొందారు అంతులేని ఆనందంలో జీవించారు, జన్మ లేని స్థితికి చేరుకున్నారు.

అలాగే దేనిని తెలుసుకుంటే ఇతరమైన దానిని తెలుసుకోవలసిన అవసరం లేదో అది తెలుసుకోవాలి అన్నారు. మరి ఎవరిని తెలుసుకోవాలి అంటే పరబ్రహ్మాను తెలుసుకోవాలి. అవి, ఇవి తెలుసుకుంటారు. ఎందుకు అవన్నీ? పరబ్రహ్మాను తెలుసుకుంటే ఇంకేమీ తెలుసుకోవాల్సిన అవసరం లేదు, సమస్తమూ ఆయన దగ్గర ఉన్నాయి.

నిజంగా శంకరాచార్యుల వారు చెప్పిన ఆ పరబ్రహ్మాన్ని చూడాలని, పొందాలని, ఆయన్ని తెలుసుకోవాలని మనందరం అనునిత్యం ఎన్నేసి గంటలు ఇలా కష్టపడుతున్నాం! ఎంత ప్రయత్నం చేస్తూన్నాం! ఎన్ని అవరోధాలు, ఎన్ని ఇబ్బందులు, ఎన్ని సమస్యలు, ఎన్ని ఆటంకాలు వచ్చినా కూడా పట్టు వదలకుండా మనం ఇవన్నీ చేస్తున్నాము అంటే ఎంత అదృష్టవంతులం!

అసలు పరబ్రహ్మాను ఆశ్రయించే ఈ "శ్వాస మీద ధ్యాస" దొరకడమే పూర్వజన్మ సుకృతం, లేకపోతే సాధ్యం కాదు. మరి నిజంగా ఈ మార్గాన్ని అందించిన పత్రి గారికి మనం రుణపడి ఉన్నట్టే. "శ్వాస మీద ధ్యాస" ఉంచితే ఇందులో ఇంత రహస్యం ఉందా అనిపిస్తుంది. ఎంత ఆశ్చర్యం! ఈ శ్వాస మీద ధ్యాస ద్వారా సమస్త సృష్టి రహస్యాలు తెలుసుకోగలుగుతాము, జన్మ లేని స్థితి పొందుతాము.

## ::9::

**"ఏది లభించిన తర్వాత ఇక పొందవలసిన లాభం అనేది ఏదీ లేదో, ఏ సుఖాన్ని అనుభవించిన పిదప ఇక పొందవలసిన సుఖం అనేది ఏదీ లేదో, ఏ జ్ఞానాన్ని పొందిన పిదప ఇక పొందవలసిన జ్ఞానం అనేది ఏదీ లేదో అదే బ్రహ్మం అని తెలుసుకో " అన్నారు శంకరాచార్యుల వారు.**

ఇక్కడ బ్రహ్మం లభిస్తే మీకింక ఏ లాభం పొందవలసిన అవసరం లేదు. మీరు ఎన్నో అనుకుంటున్నారు నాకు అది కావాలి, ఇది కావాలి, అది పొందాలి, ఇది పొందాలి, ఇది సంపాదించాలి అని. వాటికోసం జీవితమంతా కష్టపడి, నానా తిప్పలు పడి సంపాదిస్తారు. మేడ కట్టాలనుకుంటారు కడతారు, వ్యాపారం పెట్టాలనుకుంటారు పెడతారు, మంచి చదువు చదవాలనుకుంటారు చదువుతారు. అనుకున్నవన్నీ లభించినా శరీరం వదిలేస్తే అన్నీ వదిలేస్తారు.

మళ్ళీ జన్మ తీసుకుంటారు ఇంతకుముందు ఏమి పొందారో, ఏమి లభించినియ్యో మళ్ళీ అన్నీ కావాలంటారు, మళ్ళీ జీవితమంతా వాటి కోసమే ప్రయత్నిస్తారు. ఆ ప్రయత్నంలో కష్టాలు వస్తాయి, ఆర్థిక ఇబ్బందులు వస్తాయి, కుటుంబంలో గొడవలు వస్తాయి, ఎన్నో సమస్యల్లో చిక్కుకుంటారు నిష్క్రమిస్తారు.

మళ్లీ ఇంకో జన్మ ఎత్తినా అదీ అంతే. ఎన్ని జన్మలు ఎత్తినా, మీకు ఎన్ని లభించినా, ఇంకా లభించవలసినవి ఉంటూనే ఉంటాయి. వాటికోసం ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ శంకరాచార్యుల వారు ఏమన్నారంటే? ఇన్నిటి కోసం ప్రయత్నించే బదులు ఆ బ్రహ్మం కోసం ప్రయత్నించండి. ఆ బ్రహ్మమే మీకు లభిస్తే నాకు ఇంకేం అవసరం లేదని మీరే అంటారు.

360 జన్మల్లో ప్రయత్నం చేసి ఇంకా ఇంకా అంటూనే ఉన్నారు. కానీ ఆ బ్రహ్మం కోసం ప్రయత్నించి ఆయన్ని పొందితే ఈ సృష్టిలో మీరు పొందవలసింది ఏదీ ఉండదు, మీకు ఏ లాభము అక్కర్లేదు అని శంకరాచార్యుల వారు ఈ సందేశం ద్వారా బోధించారు. ఆయన ఇంకా ఏమి చెప్పారంటే? ఏ సుఖం అనుభవించిన పిదప ఇక పొందవలసిన సుఖం అనేది ఏదీ లేదో.... అని చెప్పారు.

అంటే బ్రహ్మాన్ని పొందితే పొందే సుఖం వర్ణనాతీతం. ఇన్ని జన్మల్లో ఎన్ని సుఖాలు పొందినా మీకు తృప్తి కలగలేదు. 360 జన్మల్లో రకరకాల సుఖాలు పొందారు. పురుష జన్మ తీసుకుని భార్య సుఖాన్ని అనుభవించారు, స్త్రీ జన్మ తీసుకుని భర్త సుఖాన్ని అనుభవించారు. ఒక జన్మలో మగపిల్లల్ని పొంది ఆ పిల్లలతో ఉండే సుఖాన్ని అనుభవించారు. ఇంకొక జన్మలో ఆడపిల్లల్ని పొంది, ఆ పిల్లల్ని పెంచుతూ, ఆడిస్తూ, ముద్దాడుతూ ఎంతో ఆనందం పొందుతారు. బాల్యంలోకి వచ్చాక అక్కడ పొందే సుఖాలు వేరు. ఆ పిల్లల్ని చూసుకుని మైమరచిపోతారు.

మగపిల్లాడు పుడితే ఏదో ఈ జన్మలోనే మగపిల్లాడిని కన్నట్టు, ఇంక ఏ జన్మలోనూ పిల్లలు లేనట్టు, ఎంత మురిసిపోతారో. మరి ఎన్ని జన్మలు కంటే ఆ సుఖం తీరుతుందో అర్థం కాదు. కొంతమంది పిల్లల సుఖమే కాదు, మనవల సుఖం కూడా అనుభవిస్తారు. మనవల పేరు చెప్తేనే మురిసిపోతారు. ఈ జన్మలోనే మనవరాలు పుట్టినట్టు. మరి ఎన్ని జన్మలు ఇలాంటి సుఖం కోరుకుంటారో!

అలాగే ధనం! అంతులేని సంపదలు పొంది, ఎన్నో జన్మల్లో ధన సుఖం అనుభవించారు. ధనం ద్వారా అన్ని సౌకర్యాలు సమకూర్చుకుని సుఖిస్తారు. కానీ వాళ్ళకి తృప్తి తీరదు. మళ్ళీ జన్మలు తీసుకుంటారు. మళ్ళీ సంపాదిస్తారు. మళ్ళీ సుఖపడతారు. మరి ఎన్ని జన్మలకి వాళ్ళకి తృప్తి కలుగుతుందో! ఇలా ఇంకా ఇంకా పొందాలని ప్రయత్నించేటప్పుడు ఒక్కో జన్మలో ఆర్థిక ఇబ్బందులు కలుగుతాయి. అంటే ఆర్థికంగా దెబ్బలు తగులుతాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క రకం దెబ్బలు.

సుఖం మాట దేవుడు ఎరుగు, ఇంక ఆ జన్మంతా ఏడుస్తూ కూర్చుంటారు. ఎందుకండి ఈ తిప్పలు? ఈ జన్మలో బ్రహ్మాన్ని పొందే ప్రయత్నం చేయండి. ఆయన్నే పొందితే మీరే అంటారు నాకు ఇంక ఏ సుఖం వద్దని. ఏ సుఖాన్ని అనుభవించిన పిదప ఇక పొందవలసిన సుఖం అనేది ఏదీ లేదో ఆ సుఖం బ్రహ్మాన్ని పొందితే లభిస్తుంది అని శంకరాచార్యుల వారు చెప్పారు.

అర్థం చేసుకోండి ఎందుకు వీటి కోసం, వాటి కోసం తాపత్రయ పడతారు? పూర్తిగా ఈ జన్మలో బ్రహ్మాన్ని పొందే ప్రయత్నం చేయండి. మీరు ఎంతో అదృష్టవంతులు అందుకే బ్రహ్మాన్ని పొందే మార్గం మీకు లభించింది. లభించాక నిర్లక్ష్యం చేసి, అశ్రద్ధ చేయకండి. మీరు బాగా దృష్టి పెడితే ఇదే ఆఖరి జన్మ అవుతుంది. మీరు దృష్టి పెడితే ఒకవేళ ఇంకో జన్మ వచ్చినా కూడా అది ఖచ్చితంగా ఆఖరి జన్మ అవుతుంది.

ఆయన ఇంకా ఏమన్నారంటే? ఏ జ్ఞానాన్ని పొందిన పిదప ఇక పొందవలసిన జ్ఞానం అనేది ఏదీ లేదో అదే బ్రహ్మమని తెలుసుకో అన్నారు. బ్రహ్మకు సంబంధించిన జ్ఞానం బ్రహ్మ జ్ఞానం దాన్నే ఆత్మజ్ఞానం అంటారు. ఆ ఆత్మకు సంబంధించింది నువ్వు ఎంత తెలుసుకుంటే నువ్వు అంత జ్ఞానవంతుడైనట్టు లెక్క. అది తెలుసుకున్నాక ఇంక పొందవలసిన జ్ఞానం లేదు. ప్రాపంచికంగా ఎన్నో రకాలైనటువంటి జ్ఞానాలు ఉన్నాయి. అవన్నీ అసత్య జ్ఞానాలు. బ్రహ్మ జ్ఞానమే, ఆత్మజ్ఞానమే సత్యజ్ఞానం.

ఆ సత్యజ్ఞానం నువ్వు పొందితే నువ్వు ఇంక పొందవలసిన జ్ఞానం ఏమీ లేదు. ఆ జ్ఞానం నువ్వు బ్రహ్మాన్ని ఆశ్రయించినప్పుడు వస్తుంది. బ్రహ్మము అంటే ఆత్మ అంటే ఆత్మను ఆశ్రయించినప్పుడు వస్తుంది. మరి ఆత్మని ఆశ్రయించే మార్గమే పత్రి గారు మనందరికీ బోధించిన “శ్వాస మీద ధ్యాస ధ్యానం”. ఇంకా ఏ రకమైన ధ్యానాల వల్ల ఆత్మను ఆశ్రయించలేరు, సత్యాన్ని ఆశ్రయించలేరు, ఆ సత్య జ్ఞానం పొందలేరు. మీరు గైడింగ్లు చేసినా, మ్యూజిక్ పెట్టుకుని కూర్చున్నా మీకు జ్ఞానం ఎప్పటికీ రాదు.

ఆయన్ని పొందితే ఇంక నువ్వు పొందవలసిన లాభం అంటూ ఏమీ ఉండదు, నువ్వు అనుభవించవలసిన సుఖం అంటూ ఇంకేమీ ఉండదు, నువ్వు పొందవలసిన జ్ఞానం అంటూ ఇంకేమీ ఉండదు, నువ్వు చూడవలసినవి ఉండవు, నువ్వు తెలుసుకోవాల్సినవి కూడా ఉండవు, అసలు నువ్వు జన్మ తీసుకోవాల్సిన అవసరం కూడా ఉండదు.

అందుకే శంకరాచార్యులవారిని తల్లి నాయనా పెళ్లి చేసుకుని, పిల్లల్ని కని, హాయిగా సుఖపడరా అంటే.. అయన నేను చేసుకోనమ్మా, ఆ బ్రహ్మ

స్థితి నేను పొందాను. అవన్నీ నాకు చాలా అల్పమైనవి. ఇంతకుముందు నేను సంసారం చేయలేదనుకున్నావా? ఇంతకుముందు నేను పిల్లల్ని కనలేదను కున్నావా? ఇంతకుముందు నేను ధనం సంపాదించలేదనుకున్నావా? ఇంతకుముందు నేను సుఖపడలేదనుకున్నావా? అన్నీ అనుభవించానమ్మా.. ఇంక అవి నాకెందుకమ్మా! అని తల్లికి మృదువుగా చెప్పడం జరిగింది.

అంతేకాదు ఆయన పొందిన జ్ఞానాన్ని ప్రపంచవ్యాప్తంగా తిరిగి అంటే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మూడు సార్లు తిరిగి బోధించడం జరిగింది. 32 సంవత్సరాల్లోనే ఆయన నిష్క్రమించారు. ఎంత గొప్ప వాడండి! ఎంత గొప్ప సందేశాలు ఇచ్చాడు! ఆ కాస్త సమయంలో ఎన్ని గ్రంథాలు వ్రాశాడు! మరి మన సమయాన్ని ఎందుకు వృథా చేయాలి? పనికి రాని పనులన్నీ చేస్తూ ఖాళీ దొరికితే మొక్కలు పెంచుతారు, ఇల్లంతా శుభ్రం చేసుకుంటారు. ఇల్లు అద్దంలా ఉంచుకుంటారు. అద్దంలా ఉంచుకోవలసింది ఇల్లుని కాదు మనసుని.


## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కర్మ సిద్ధాంతం - రూ.80/-
20) ధ్యానమంటే ? - రూ.80/-
21) త్రివిధాలు - రూ.80/-
22) ఉత్తమ పురుషుడు - రూ.80/-
23) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
24) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
25) జ్ఞాన జ్యోతి - రూ.70/-
26) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
27) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
28) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
29) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
30) బుద్ధుని సందేశాలు - రూ.70/-
31) భూతదయే దైవత్వం - రూ.70/-
32) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
33) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
34) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
35) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
36) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
37) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
38) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
39) అతీంద్రియ శక్తులు - రూ.60/-
40) ఆలోచించండి - రూ.60/-
41) నిర్వాణ మార్గం - రూ.60/-
42) ధ్యానులకు సూచనలు - రూ.60/-
43) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
44) సంకల్పమంటే? - రూ.50/-
45) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
46) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
47) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
48) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
49) బ్రహ్మం అంటే? -రూ.40/-
50) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
51) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
52) మహాత్ముల సందేశాలు - రూ.40/-
53) సత్యం - రూ.40/-
54) చక్రాలు - రూ.40/-
55) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
56) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
57) మౌన ధ్యానం - రూ.40/-
58) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
59) శాకాహారమే మానవాహారం - రూ.15/-
60) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



శంకరాచార్యుల వారు బ్రహ్మం గురించి, బ్రహ్మం యొక్క గొప్పతనం గురించి ఎన్నో విషయాలు తెలియజేశారు.

“దేనిని చూస్తే ఇతరమైన దానిని చూడవలసిన అవసరం లేదో, దేనిని పొందితే తిరిగి జన్మించవలసిన అవసరం లేదో, దేనిని తెలుసుకుంటే ఇతరమైన దానిని తెలుసుకోవలసిన అవసరం లేదో అదే బ్రహ్మం అని తెలుసుకోవాలి”.

“ఏది లభించిన తర్వాత ఇక పొందవలసిన లాభం అనేది ఏదీ లేదో, ఏ సుఖాన్ని అనుభవించిన పిదప ఇక పొందవలసిన సుఖం అనేది ఏదీ లేదో, ఏ జ్ఞానాన్ని పొందిన పిదప ఇక పొందవలసిన జ్ఞానం అనేది ఏదీ లేదో అదే బ్రహ్మం అని తెలుసుకోవాలి”

“సూక్ష్మం కానిది, స్థూలం కానిది, పొట్టి కానిది, పొడుగు కానిది, పుట్టుక లేనిది, మార్పు లేనిది, రూపం లేనిది, గుణం లేనిది, వర్ణం లేనిది, నామం లేనిది ఏదో అదే బ్రహ్మం అని ధ్యానించాలి”

“పాల యందు వెన్న సర్వత్రా వ్యాపించి ఉంది. (అంటే పాలంతటా వెన్న ఉంది). అలాగే బ్రహ్మం సర్వ వ్యాపకమై ఉంది. సమస్తమైన వస్తువులన్నీ ఆ పరబ్రహ్మం చేత పరివ్యాప్తమై ఉన్నాయి, పనులన్నీ జరుగుతున్నాయి”.

అంతేకాదు ఏదైతే ద్వయం కానిదో, నిరంతరము ఆనంద స్వరూపం అయినదో, ఏకమైనదో అది బ్రహ్మమని తెలుసుకోవాలి.

**- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు**

రూ.**40**/-